విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

ANNIVERSARY CELEBRATIONS 3rd ANNIVERSARY

సంపుటి: 03 | సంచిక : 46 | శనివారం, సెప్టెంబరు 14, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2

హైడ్రా తీరు ఆందోళనకరం..

చట్టబద్ధత లోపించినట్టుంది జీహెచ్ఎంసీ అధికారాలు

ఎలా బదలాయిస్తారు?: హైకోర్టు

వివరాలు సమర్పించాలని సర్కారుకు ఆదేశం.. జీవోపై స్టేకు నిరాకరణ

తెలుగు రాష్ట్రాలకు రెండు కొత్త వందేభారత్ రైళ్లు



ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి

- కేంద్రం ఎలాంటి షరతులు లేకుండా నిధులు ఇవ్వాలి
- రాష్ట్రం మునిగినా ఎన్‌డీఆర్ఎఫ్ నిధులు వాడుకోలేని స్థితి
- విపత్తు నిధులపై ఉన్న నిబంధనలను కేంద్రం సడలించాలి
- మున్నేరు ముప్పు నివారణకు రిటైనింగ్ వాల్ తప్పనిసరి
- నిర్మాణానికి కేంద్రం సహకరిస్తే మా వాటా నిధులిస్తాం
- వైపరీత్యాలపై హెచ్చరికల కోసం ఓ వ్యవస్థ ఉండాలి: సీఎం
- కేంద్ర బృందంతో భేటీ.. 10 వేల కోట్ల నష్టంపై నివేదిక

హైదరాబాద్, సెప్టెంబరు 13 : విపత్తుల నిధుల వినియోగానికి సంబంధించి అమల్లో ఉన్న కఠిన నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సడలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్‌డీఆర్ఎఫలో రూ.1,350 కోట్లు అందుబాటులో ఉన్నా.. ప్రస్తుత నిబంధనల ప్రకారం రూపాయి కూడా వాడుకునే పరిస్థితి లేదని కేంద్ర బృందాలకు వివరించారు. కేంద్రం నిబంధనల ప్రకారం.. ఒక కిలోమీటరు రోడ్డు దెబ్బతింటే కేవలం రూ.లక్ష ఖర్చు చేయాలని నిర్ణయించారని, ఈ రేట్ల ప్రకారం తాత్కాలిక మరమ్మతులు కూడా చేయలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన తెలంగాణకు తక్షణమే ఆర్థికసాయం అందించాలని.. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ఎలాంటి షరతులు లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర అధికారుల బృందంతో శుక్రవారం సచివాలయంలో రేవంత్ సమావేశమయ్యారు. ఇటీవల కురిసన భారీ వర్షాల వల్ల రాష్ట్రంలో సంభవించిన అపార నష్టాన్ని కేంద్ర బృందాలకు ఆయన వివరించారు. ఇప్పటి వరకు వివిధ శాఖల నుంచి అందిన వివరాల ప్రకారం రూ.10,032 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. ఇది మధ్యంతర నివేదిక మాత్రమేనని, పూర్తి వివరాలు రావాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రంలో జరిగిన నష్టంతోపాటు ఇక్కడ అమల్లో ఉన్న ఎస్ఎసఆర్ రేట్ల వివరాలను కూడా కేంద్రానికి నివేదిస్తామన్నారు. వాటిని పరిశీలించి విపత్తు సాయం అందించాలని సీఎం కోరారు. వరదల వల్ల రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని కేంద్ర బృందాలకు రేవంత్ వివరించారు. పంట పొలాల్లో బండరాళ్లు, కంకర, మట్టి మేటలు వేయడంతో రైతులు కోలుకోలేనంత నష్టపోయారని పేర్కొన్నారు. చాలా చోట్ల రహదారులు, రోడ్లు, కల్వర్టులు, చెరువులు కొట్టుకుపోవడంతో నష్టం ప్రాథమిక అంచనాలకు మించిపోయిందని వివరించారు. ఖమ్మం పట్టణంలో మున్నేరు వాగుతో ఉన్న వరద ముప్పును నివారించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మించడమే శాశ్వత పరిష్కారం అని స్పష్టం చేశారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి కేంద్రం తగినన్ని నిధులు కేటాయించేలా చూడాలని అధికారులను కోరారు. రిటైనింగ్‌వాల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తనవంతు వాటాను భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాకాసి తండా, సత్యనారాయణ తండాతోపాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న తండాల ప్రజలను సమీపంలోని సురక్షిత ప్రాంతాల్లో ఇళ్లను కేటాయిస్తామని.. నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని కేంద్రం అందించాలని కోరారు. వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించాక ఆదుకోవడం కన్నా ముందస్తు చర్యలతో నివారణ మార్గాలపై ఎక్కువ దృష్టిసారించాలని కేంద్ర బృందాలకు సీఎం సూచించారు. వర్షపాతం,

(మిగతా 2వ పేజీలో)



దాడి చేయించింది సీఎం, డీజీపీ కాదా?

మేం ఫిర్యాదు చేసేందుకు వెళ్తే అరెస్టులా?

హత్యాయత్నం చేసిన వారికి బందోబస్తా?

రేవంత్‌దృష్టి పైసలపైనే.. పాలనపై లేదు

మీడియాతో మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబరు 13 : "ఎమ్మెల్యే గాంధీకి బందోబస్తు ఇచ్చి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేయించింది రేవంత్‌రెడ్డి, డీజీపీ కాదా? హత్యాయత్నం చేసిన గాంధీని, ఆయన అనుచరులను మాత్రం బందోబస్తు మధ్య ఇంటికి పంపుతారా? మేం ఫిర్యాదు చేసేందుకు వెళ్తే అరెస్టు చేస్తారా? రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయా?" అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. కోకాపేటలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లోనే గురువారం కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి జరిగిందని ఆరోపించారు. తెలంగాణ ఖ్యాతిని పాడు చేయొద్దని,

(మిగతా 2వ పేజీలో)

దేశం గొప్ప నాయకుడ్ని కోల్పోయింది

ఏచూరి పేదల కోసం పోరాడిన నేత..

ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నా: చంద్రబాబు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13 : పేద ప్రజల కోసం పోరాడిన వ్యక్తి సీతారాం ఏచూరి అని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఆయన చేసిన పోరాటాన్ని వాళ్లు శాశ్వతంగా గుర్తుపెట్టుకుంటారని చెప్పారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి ఏచూరితో తనకు ఆత్మీయ అనుబంధం ఉందని తెలిపారు. అందుకే ఆయన్ను కడసారి చూసి, నివాళులు అర్పించేందుకు ఢిల్లీ వచ్చినట్లు చెప్పారు. చంద్రబాబు శుక్రవారమిక్కడ సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళులర్పించారు. ఏచూరి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏచూరి మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నానన్నారు. 40 ఏళ్లుగా ఆయన్ను దగ్గరి నుంచి చూశానని, మంచి నాయకుడని చెప్పారు. ఎన్నో పోరాటాల్లో ఆయనతో కలిసి నడిచినట్లు తెలిపారు. ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన సీతారాం అసాధారణ వ్యక్తిగా

(మిగతా 2వ పేజీలో)

నిర్లక్ష్యమే ముంచేసింది

నిన్న బుడమేరు.. నేడు ఏలేరు.. ఇది ఏమాత్రం బాధ్యత లేని ప్రభుత్వం

ఏలేరు వరద ప్రాంతాల పర్యటనలో వైఎస్ జగన్ ధ్వజం

రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖలతో కనీసం సమీక్షించని సీఎం

రిజర్వాయర్ నిండాక ఒకేసారి సామర్థ్యానికి నీటి విడుదలతో అనర్థం

మరి ఇది కచ్చితంగా "మేన్ మేడ్ ఫ్లడ్" కాకపోతే మరేమిటయ్యా?

ఐఎండీ హెచ్చరికలు బేఖాతర్.. 'ఫ్లడ్ కుషన్' నిబంధన గాలికి

వరద నియంత్రణలో ప్రభుత్వం దారుణ వైఫల్యం

కేజ్రీకి బెయిల్

సీబీఐ కేసులో మంజూరు

ఇంతకుముందే ఈడీ కేసులో విముక్తి

జైలు నుంచి విడుదలైన ఢిల్లీ సీఎం

సీబీఐ తీరును తప్పుబట్టిన అత్యున్నత న్యాయస్థానం

బెయిల్ మీద విడుదలవుతుంటే తొందరేమిటి?

చిలుకలా ఉండొద్దు.. నిష్పాక్షికంగా వ్యవహరించండి

దర్యాప్తు సంస్థకు ధర్మాసనం హితవు



ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి

వడగాలులు,, పర్యావరణ విపత్తులపై ముందస్తు సమాచారం, హెచ్చరికలు జారీ చేసేలా ఏర్పాట్లు ఉండాలని, వాటిపై దృష్టిసారించాలని కేంద్ర బృందానికి సూచించారు. భవిష్యత్తులో వరదలు వచ్చినప్పుడు ఆదుకునేందుకు తక్షణ సహాయ చర్యలు చేపట్టేందుకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉన్న పోలీసు బెటాలియన్ సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఉపయోగించుకోవాలనే ఆలోచనను కేంద్ర బృందంతో సీఎం పంచుకున్నారు. మేడారం అటవీ ప్రాంతంలో వర్షాల కారణంగా 50 ఎకరాల్లో చెట్లు నేలమట్టం అవడంపైనా సమావేశంలో చర్చించారు. దేశంలో ఇప్పటి వరకు వర్షాలకు అడవుల్లో ఇలాంటి ఘటన జరిగినట్లు తమ దృష్టికి రాలేదని కేంద్ర బృందం అభిప్రాయపడింది. దీనిపై కేంద్రం నుంచి నిపుణుల బృందాన్ని పంపి శాస్త్రీయంగా అధ్యయనం చేయించాలని సీఎం కోరారు. కేంద్రం నుంచి వచ్చిన అధికారుల బృందం రెండు బృందాలుగా విడిపోయి ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో పర్యటించింది. ఎన్‌డీఎంఏ సలహాదారు కల్నల్ కేపీ సింగ్ సారధ్యంలోని బృందాల్లో శాంతినాథ్, వివప్ప, మహేశ్ కుమార్, నాయల్‌కాన్సర్, రాకేశ్ మీనా, శశివర్ధన్ రెడ్డి ఉన్నారు. సమావేశంలో సీఎంతోపాటు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సంయుక్త కార్యదర్శి హరీశ్ ,ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాడి చేయించింది సీఎం, డీజీపీ కాదా?

పోలీసుల గౌరవాన్ని త గ్గించొద్దని... తాము సంయమనం పాటించామన్నారు. కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేయడానికి వెళ్తే అరెస్టు చేసి.. మహబూబ్‌నగర్ అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లారని దుయ్యబట్టారు. తమకు కనీసం నీళ్లు ఇవ్వకుండా తిప్పిన పోలీసులు.. దాడులు చేసిన వాళ్లను కూర్చోబెట్టి బిర్యానీలు తినిపించారని విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకొని తమ ఎమ్మెల్యేపై దాడి చేసినప్పుడు రేవంత్‌కు, డీజీపీకి లా అండ్ ఆర్డర్ గుర్తు రాలేదా? అని నిలదీశారు. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి రెచ్చగొట్టేలా మాట్లాడితే.. ఆ పార్టీ కార్యకర్తలు కూడా అలాగే చేస్తారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన నడుస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణలో అరాచక పాలన గురించి రాహుల్‌గాంధీ మాట్లాడాలని డిమాండ్ చేశారు. దేశం బయట స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల గురించి మాట్లాడడం కాదని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలపై మాట్లాడాలని సూచించారు. పీఏసీ చైర్మన్ పదవికి ఎన్నిక జరిగిందని రేవంత్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు మొట్టి కాయలు వేయడంతో రేవంత్ కొత్త డ్రామాకు తెరలేపారని ఆరోపించారు. తొమ్మిది నెలలుగా పాలనపై కాకుండా.. పైసలపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. కరీంనగర్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో పెత్తనం ఏంటని కౌశిక్‌రెడ్డిని గాంధీ నిలదీయడంతోనే సెటిలర్ అంటూ కౌశిక్ మాట్లాడాల్సి వచ్చిందన్నారు. ఆంధ్రా నాయకుల మీద రేవంత్ కపట ప్రేమను ఒలకబోస్తున్నారని పేర్కొంటూ గతంలో చినజీయర్‌ను, యాదాద్రి ప్లాన్ ఇచ్చిన ఆనంద్ సాయిని ఆంధ్రోళ్లు అని సంబోధించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ తాము ఇలాంటి నిర్బంధాలు చూడలేదన్నారు. ఉన్నతమైన స్థానంలో ఉన్న డీజీపీ.. ప్రతిపక్షాల గొంతు నొక్కేలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. గుడ్డిగా రేవంత్ ఆదేశాలను అమలు చేయడం మాని.. విచక్షణతో పని చేయాలని, చట్ట ప్రకారం నడుచుకోవాలని పోలీసులను కోరారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ శ్రేణులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురువారం నాటి తొక్కిసలాటలో భుజం నొప్పి మొదలైందని, ఎమ్మారై స్కాన్ తీసి 15 రోజుల పాటు ఫిజియోథెరపీ చేయించుకోవాలని వైద్యులు సూచించారని హరీశ్ తెలిపారు.

తెలుగు రాష్ట్రాలకు 2 కొత్త వందేభారత్ రైళ్లు

హైదరాబాద్: భారతీయ రైల్వే వ్యవస్థ ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చిన వందే భారత్ రైళ్లు అనేక రాష్ట్రాల్లో పరుగులు పెడుతున్నాయి. ఈ సెమీ హైస్పీడ్ రైలులో ఛార్జీలు కొంచెం ఎక్కువైనా సరే, అత్యాధునిక టెక్నాలజీతోపాటు అనేక సౌకర్యాలు ఉండటంతో ప్రయాణికుల ఆదరణ పొందుతున్నాయి. ఈ క్రమంలోనే మరిన్ని రూట్లలో మరిన్ని వందే భారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్, చత్తీస్‌ఘడ్‌లోని దుర్గ్ జంక్షన్ నుంచి విశాఖపట్నం మధ్య ఈ రైళ్లు నడవనున్నాయి. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. ఢిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

దేశం గొప్ప నాయకుడ్ని కోల్పోయింది

ఎదిగారన్నారు. కమ్యూనిజం పట్ల ఆసక్తి పెంచుకుని, ఆ పార్టీలో చేరి అంచలంచెలుగా ఎదిగి, పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శి అయ్యారని కొనియాడారు. అందరినీ నవ్వుతూ పలకరిస్తూ కలుపుగోలుగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. దేశం గొప్ప రాజకీయ నాయకుడిని కోల్పోయినందుకు బాధగా ఉందని చెప్పారు. అంతకుముందు ఏచూరి మృతదేహాన్ని ఎయిమ్స్ నుంచి జేఎన్‌యూకు తరలించారు. తర్వాత ఆయన స్వగృహానికి తరలించారు. మరోవైపు, కేరళ సీఎం పినరయి విజయన్, జేఎన్‌యూ విద్యార్థి సంఘం మాజీ నేత, కాంగ్రెస్ నేత కన్నయకుమార్ తదితరులు ఏచూరి మృతదేహానికి నివాళులు అర్పించారు. సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఏపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, పార్టీ నేతలు జూలకంటి రంగారెడ్డి, వీరయ్య, బి.వెంకట్ తదితరులు నివాళులర్పించారు.

నేడు ఎయిమ్స్‌కు భౌతిక కాయం

సీతారాం ఏచూరి భౌతిక కాయాన్ని నేడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సీపీఎం ప్రధాన కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. అనంతరం ఏచూరి కోరిక మేరకు ఆయన మృతదేహాన్ని ఎయిమ్స్‌కు అప్పగించనున్నారు.

హైడ్రా తీరు ఆందోళనకరం

చట్టబద్ధత లోపించినట్టుంది జీహెచ్ఎంసీ అధికారాలు

ఎలా బదలాయిస్తారు?: హైకోర్టు

వివరాలు సమర్పించాలని సర్కారుకు ఆదేశం.. జీవోపై స్టేకు నిరాకరణ



హైదరాబాద్, సెప్టెంబరు 13 : హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 99పై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. అదే సమయంలో ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించింది. హైడ్రా ఏర్పాటు విషయంలో ఆ చట్టబద్ధత లోపించినట్లు కనబడుతోందని వ్యాఖ్యానించింది. ఎలాంటి చట్టం లేకుండా కేవలం జీవో ద్వారా ఏర్పడిన హైడ్రా పని విధానం ఆందోళనకరంగా ఉందని అభిప్రాయపడింది. చట్టం ప్రకారం జీహెచ్ఎంసీకి ఉన్న అధికారాలను హైడ్రాకు ఏవిధంగా బదలాయిస్తారని ప్రశ్నించింది. హైడ్రా ఏర్పాటు, దాని విధులు, చట్టబద్ధతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం అలియాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 119/21, 22 ఉన్న తమ నిర్మాణాలను కూలగొట్టడంపై డి.లక్ష్మి అనే మహిళ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైడ్రా ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీవో 99 చట్ట విరుద్ధంగా ఉందని, దాన్ని కొట్టివేయాలని కోరారు. కేవలం నోడల్ ఏజెన్సీగా మాత్రమే ఉన్న హైడ్రా.. విశేషమైన అధికారాలు బదలాయించడం చెల్లదని తెలిపారు. ఎలాంటి నోటీసు లేకుండా పట్టా భూముల్లో ఉన్న నిర్మాణాలను కూల్చడం అన్యాయమని తెలిపారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం.. హైడ్రా పనితీరును తప్పు పట్టింది. హైడ్రాకు ఉన్న చట్టబద్ధత, ఏర్పాటు, విధులు తదితర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది. పిటిషనర్ కోరిన విధంగా హైడ్రా జీవోపై ప్రస్తుత దశలో స్టే ఇవ్వలేమని పేర్కొంది. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు పిటిషనర్ ఆస్తి విషయంలో టైటిల్, ఆధారాలు, అన్ని బిల్లులను పరిశీలించి చట్ట ప్రకారం నోటీసు ఇచ్చి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈనెల 19 కి వాయిదా వేసింది.

నిర్లక్ష్యమే ముంచేసింది

నిన్న బుడమేరు.. నేడు ఏలేరు

ఇది ఏమాత్రం బాధ్యత లేని ప్రభుత్వం

ఏలేరు వరద ప్రాంతాల పర్యటనలో వైఎస్ జగన్ ధ్వజం

కాకినాడ: వరదల నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా విఫలమైందని.. వరద హెచ్చరికలను పెడచెవిన పెట్టి విజయవాడను ముంచేసిన మాదిరిగానే ఏలేరు వరద విషయంలో అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించి రైతుల నోట్లో మట్టి కొట్టిందని మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఒక బాధ్యత లేని ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఏలేరు రిజర్వాయర్‌కు వరద వస్తుందని, అది ప్రమాదకర స్థాయిలో ఉంటుందని ప్రభుత్వానికి ముందే సమాచారం అందినా కాలువ ద్వారా నీటిని వదలకుండా తాత్సారం చేసి చివరకు సామర్థ్యానికి మించి వదిలి ముంచేశారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్, రెవెన్యూ, హోంశాఖలతో కనీసం సమీక్షించకుండా సీఎం చంద్రబాబు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని మండిపడ్డారు. విజయవాడ ఎలా అతలాకుతలమైందో అలాంటి నిర్లక్ష్యమే ఏలేరు విషయంలోనూ కనిపిస్తోందన్నారు. పిఠాపురం నియోజకవర్గంలోని ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో వైఎస్ జగన్ శుక్రవారం పర్యటించారు. మాధవాపురం, పాత ఇసుకపల్లి, నాగులాపల్లి, రమణక్కపేట తదితర గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులను ఓదార్చారు. దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. అనంతరం రమణక్కపేటలో మీడియాతో మాట్లాడారు. ప్రీమియం చెల్లించకుండా ఉచిత పంటల బీమాను గాలికొదిలేసి రైతులను ప్రభుత్వం నట్టేట ముంచేసిందని దుయ్యబట్టారు. ఈ క్రాప్ నమోదు చేయడం లేదని, ఆర్బీకేలను అడ్రస్ లేకుండా చేశారని, సచివాలయాలను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రన్న వస్తాడు.. రూ.20 వేలు పెట్టుబడి సాయం ఇస్తాడన్న హామీ ఏమైందని నిలదీశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

మనుషుల విలువ తెలిసి ఉంటే..

ఏలేరు రిజర్వాయర్ దగ్గర పరిస్థితిని చూస్తే విజయవాడ గుర్తుకొస్తోంది. అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆగస్టు 31నే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐఎండీ (భారత వాతావరణ విభాగం) అప్రమత్తం చేసింది. అలాంటి హెచ్చరిక అందగానే ప్రభుత్వం సమీక్ష నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. రెవెన్యూ, హోం, ఇరిగేషన్ కార్యదర్శులతో సమీక్ష చేయాలి. కానీ ముందే సమాచారం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. కలెక్టర్లతో మాట్లాడలేదు. సీఎస్ కూడా ఏమాత్రం పట్టించుకోలేదు. సీఎం చంద్రబాబుకు మానవత్వం ఉంటే, మనుషుల విలువ తెలిసి ఉంటే స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుని ముందు జాగ్రత్తలు చేపట్టే వారు. కానీ అవేమీ చేయలేదు. అన్నీ గాలి కొదిలేశారు.

ఏలేరు ఆధునీకరణపై అబద్ధాలు..

అబద్ధాలు చెప్పడంలో సీఎం చంద్రబాబు గోబెల్స్‌కు తమ్ముడే. పచ్చి అబద్ధాలాడతారు. అబద్ధాలను సృష్టించడం, వాటిని అమ్మగలగడంలో చంద్రబాబును మించిన వారు ప్రపంచంలోనే లేరు. ఆయనకు వంత పాడే మీడియా నిత్యం అవే అబద్ధాలను ప్రచారం చేస్తోంది. ఏలేరు ఆధునికీకరణపైనా చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారు. తొలుత ఏలేరు కాలువ ఆధునికీకరణను 2008లో దివంగత వైఎస్సార్ రూ.138 కోట్లతో చేపట్టారు. ఆ తర్వాత ఎవరూ ఆ పనులను పట్టించుకోలేదు. వర్షాలు, నీళ్లు లేనప్పుడు మాత్రమే కెనాల్ ఆధునికీకరణ చేయగలం. లేదంటే క్రాప్ హాలిడే ప్రకటిస్తే కానీ సాధ్యం కాదు. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక అంచనాలు రూ.295 కోట్లకు పెంచడం మినహా పనులు చేయలేదు. నిజానికి అప్పుడు రిజర్వాయర్‌లో నీళ్లు కూడా పెద్దగా లేవు. నాడు చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఏటా కరువే. చంద్రబాబు – కరువు ఇద్దరూ కవలలే. అప్పుడు వర్షాలు కూడా లేవు. అయినా పనులు ఎందుకు చేయలేదు? 2019లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక వరుసగా వర్షాలు కురవడంతో క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో కాలువ ఆధునికీకరణ పనులు వేగంగా చేయలేకపోయాం.

ఏం జరిగినా జగనే కారణం అంటాడు

ఏలేరు వరదలపై ప్రభుత్వానికి ముందే ఇంత సమాచారం ఉన్నా తగిన జాగ్రత్తలు తీసుకోలేదు. ఫ్లడ్ కుషన్ మేనేజ్‌మెంట్‌లో చంద్రబాబు విఫలమై రైతులందర్నీ ఇబ్బంది పెట్టారు. వరదలు వస్తే రిజర్వాయర్లను ఎలా నిర్వహించాలో ఈ ప్రభుత్వానికి తెలియడం లేదు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చి దాదాపు నాలుగు నెలలు అయింది. ఎక్కడ ఏం జరిగినా దానికి కారణం జగనే కారణం అంటాడు. విజయవాడలో వరదలు వచ్చినా జగనే కారణం.. ! ఏలేరు రిజర్వాయర్ కింద వరదలు వచ్చినా జగరీనే కారణం..! కోవిడ్ వచ్చినా జగనే కారణం.. అంటాడు! చంద్రబాబు చేయాల్సింది జగన్నామస్మరణ కాదు. ప్రతి దానికి జగన్‌పై అరవకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ఇప్పటికైనా మమ్మల్ని నిందించడం మానుకుని ప్రజలకు క్షమాపణ చెప్పి నిజాయితీగా పాలన అందించాలి.

సామర్థ్యానికి మించి ఒకేసారి నీటి విడుదలతో..

ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యం దాదాపు 24 టీఎంసీలు కాగా 31వతేదీ నాటికే సుమారు 18 టీఎంసీలు ఉన్నాయి. సెప్టెంబర్ 1న ఏలేరు రిజర్వాయర్‌కు 9,950 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. ప్రభుత్వం జాగ్రత్త పడి ఉంటే, ఫ్లడ్ కుషన్ నిబంధన పాటించి ఉంటే ఆ మొత్తం వెంటనే కిందకు వదలాలి. ఎందుకంటే దిగువన కాలువ సామర్థ్యం 14 వేల క్యూసెక్కులు మాత్రమే. అలా అప్పుడే నీళ్లు దిగువకు వదిలి ఉంటే ఆ కాలువ పొంగకుండా ఉండేది. కానీ ప్రభుత్వం కేవలం 300 క్యూసెక్కులు మాత్రమే వదిలిపెట్టింది. సెప్టెయిబరు 4న 5,400 క్యూసెక్కులు వస్తే బయటకు పంపింది కేవలం 300 క్యూబుసెక్కులు మాత్రమే. ఏమాత్రం ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేపట్టలేదు. ఫ్లడ్ ఫ్లో కుషన్ ఏర్పాటు చేయలేదు. పైనుంచి నీళ్లొస్తున్నా తీవ్ర నిర్లక్ష్యం వహించారు. కేవలం 300 క్యూసెక్కులు మాత్రమే వదులుతూ వచ్చారు. దీంతో 9వతేదీ నాటికి ఏలేరు రిజర్వాయర్ పూర్తిగా నిండింది. దీంతో గత్యంతరం లేక కిందకు 21,500 క్యూసెక్స్ వదిలారు. 10వ తేదీన 26,134 క్యుసెక్కుల ఇన్‌ఫ్లో ఉంటే ఏకంగా 27,275 క్యూసెక్స్ విడిచిపెట్టారు. అంటే కాలువ సామర్థ్యాన్ని మించి నీళ్లు వదలడంతో లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. మరి ఇది కచ్చితంగా "మేన్ మేడ్ ఫ్లడ్" కాకపోతే మరేమిటయ్యా! అని అడుగుతున్నా. ప్రజలు పట్ల మానవత్వం చూపని, ఏమాత్రం బాధ్యత లేని ప్రభుత్వం ఇది. వరదలు వస్తే ఎలా హ్యాండిల్ చేయాలో కనీసం ఇంగితం లేని ప్రభుత్వం ఇది!

కేజ్రీకి బెయిల్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించి సీబీఐ నమోదు చేసిన కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. నేర నిరూపణ జరగకుండానే నిందితులను సుదీర్ఘకాలంపాటు జైలులో నిర్బంధించటం వారి వ్యక్తిగత స్వేచ్ఛ హక్కును హరించటమేనని అత్యున్నత న్యాయస్థానం మరోమారు స్పష్టం చేసింది. పంజరంలో చిలుకలా కాకుండా.. స్వేచ్ఛగా తిరిగే చిలుకలా ఉండాలని సీబీఐకి హితబోధ చేసింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో ఈడీ దాఖలు చేసిన అభియోగాల నుంచి కేజ్రీవాల్‌కు గతంలోనే బెయిల్ లభించిన విషయం తెలిసిందే. అయితే, అదే కేసులో సీబీఐ ఆయనను అరెస్టు చేయటంతో.. జైలు నుంచి విడుదల కాలేదు. ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్‌కు బెయిల్‌ను నిరాకరించింది. దీంతో, కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపిస్తూ.. బెయిల్ కోసం కేజ్రీవాల్ తొలుత విచారణ కోర్టుకు వెళ్లలేదని, కాబట్టి, ఆయన విజ్ఞప్తిని విచారణ కోర్టుకు బదిలీ చేయాలని పేర్కొన్నారు. బెయిల్ కోసం తొలుత ట్రయల్ కోర్టుకు వెళ్లాలన్నది వాస్తవమేనని ధర్మాసనం అంగీకరిస్తూ.. హైకోర్టు ఈ కేసుపై విచారణ జరిపినప్పుడు.. కేసును కింది కోర్టుకు బదిలీ చేసి ఉండాల్సిందని స్పష్టం చేసింది. 'ఈ దశలో ఇప్పుడు, తిరిగి ఈ కేసును విచారణ కోర్టుకు పంపించటం సరైంది కాదు. బెయిల్ వ్యక్తిగత స్వేచ్ఛతో ముడివడిన అంశం. ఇటువంటి కేసులను వాటిలో ఉన్న సానుకూలతల (మెరిట్స్) ఆధారంగా నిర్ణయించాలేగానీ.. సాంకేతిక అంశాలను చూపుతూ కోర్టుల మధ్య తిరిగేలా చేయకూడదు' అని పేర్కొంది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సమీప భవిష్యత్తులో పూర్తయ్యేలా లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

న్యాయమూర్తులు.. విడిగా తీర్పులు

కేజ్రీవాల్‌కు బెయిల్ ఇస్తూనే.. తీర్పును న్యాయమూర్తులిద్దరూ వేర్వేరుగా వెలువరించారు. జస్టిస్ సూర్యకాంత్ 27 పేజీల తీర్పును, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ 33 పేజీల తీర్పును ఇచ్చారు. సీబీఐ తీరును జస్టిస్ భుయాన్ ప్రశ్నించారు. ఈడీ కేసులో బెయిల్ వచ్చి జైలు నుంచి కేజ్రీవాల్ విడుదలయ్యే తరుణంలో ఆయనను సీబీఐ అరెస్టు చేయటాన్ని ప్రశ్నించారు. 'దేశంలోని ఒక ఉన్నతస్థాయి దర్యాప్తు సంస్థ సీబీఐ. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా సీబీఐ నిష్పక్షపాతంగా ఉండటమే కాదు.. అలా ఉన్నట్లు కనిపించాలి. సీజర్ భార్యలాగా ఒక దర్యాప్తు సంస్థ కూడా నిష్పాక్షికంగా ఉండాలి. కొంతకాలం కిందటే ఈ కోర్టు సీబీఐని పంజరంలో చిలకతో పోల్చింది. తనపై ఉన్న ఈ ముద్రను సీబీఐ తొలగించుకోవాలి' అని జస్టిస్ భుయాన్ హితవు పలికారు. (దర్యాప్తు మొదలైన తర్వాత) 22 నెలల సుదీర్ఘ కాలవ్యవధిలో లేని తొందర.. ఈడీ బెయిల్ మంజూరు చేయగానే ఎందుకు వచ్చింది? అప్పటికప్పుడే కేజ్రీవాల్‌ను ఎందుకు అరెస్టు చేశారు? అని నిలదీశారు. ఇవే అభియోగాలకు సంబంధించి ఈడీ కేసులో బెయిల్ లభించిన వ్యక్తిని ఇంకా జైలులో నిర్బంధించటం అంటే న్యాయాన్ని నిరాకరించటమేనన్నారు.

మద్యం కేసు ఫైళ్లపైనే ఆంక్షలు: సింఘ్వీ

ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించిన ఫైళ్లు తప్ప ఇతర ఏ ఫైల్ మీదైనా సీఎం కేజ్రీవాల్ సంతకం చేయవచ్చని, బెయిల్ ఆంక్షలు కేవలం మద్యం పాలసీ ఫైళ్లకు మాత్రమే పరిమితమని ఆయన తరఫున వాదించిన అభిషేక్ సింఘ్వీ తెలిపారు. కేజ్రీవాల్ విడుదలయ్యారుకానీ.. ఎటువంటి అధికారాలు ఉండవంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. కేజ్రీవాల్ అధికారాల్ని ఢిల్లీ ప్రభుత్వం లేదా రాష్ట్రపతి పాలన తప్ప మరే శక్తీ తొలగించలేదని పేర్కొన్నారు.

సీఎం ఆఫీసుకు వెళ్లొద్దు..

సీఎం కార్యాలయానికి, ఢిల్లీ సచివాలయానికి వెళ్లొద్దని, అధికారిక ఫైళ్లపై సంతకం చేయవద్దని, ఏదైనా ఫైల్ మీద సంతకం తప్పనిసరైతే ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి తీసుకోవాలని కేజ్రీవాల్ మీద ఈడీ కేసులో బెయిల్ ఆంక్షలు ఉన్నాయి. కాగా, ప్రస్తుత సీబీఐ కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేస్తూ.. ఈడీ కేసు బెయిల్‌లో విధించిన ఆంక్షలనే విధించటం గమనార్హం. రూ.10 లక్షల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని, ఇదే మొత్తంతో ఇద్దరు ష్యూరిటీ ఇవ్వాలని పేర్కొంటూ బెయిల్ ఇచ్చింది. కేసుపై బహిరంగంగా ఎటువంటి వ్యాఖ్యానాలు చేయవద్దని కేజ్రీవాల్‌ను ఆదేశించింది. కేజ్రీవాల్‌ను ఈడీ మార్చి 21వ తేదీన అరెస్టు చేసింది.

గణపతి మండపంలో మహిళల సామూహిక కుంకుమ పూజ



హుజురాబాద్ సెప్టెంబర్ 13 జనసముద్రం న్యూస్:

మండలంలోని రాంపూర్ కొత్తదయా నగర్ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పురోహితులు చేరాల హరికృష్ణ కుంకుమ పూజ నిర్వహించారు .కుంకుమార్చనలు గౌరీ సరస్వతి లక్ష్మీదేవి అష్టోత్తరాలతో శ్రీ సూక్త మంత్రాలతో కుంకుమార్చన కార్యక్రమం జరిగింది.కుంకుమార్చన చేసిన కుంకుమను ప్రతినిత్యం నుదుటన ధరిస్తే మంచి జరుగుతుంది అనుకున్న పనులు నెరవేరుతాయని శాస్త్ర నానుడి.ఈ కార్య క్రమంలో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి కుంకుమ పూజ కార్యక్రమంలో కూర్చున్నారు..

హుజూరాబాద్ 15 వ వార్డ్ లో

హుజురాబాద్ పట్టణంలో ని 15వ వార్డ్ వివేకానంద కాలనీ లో వివేకానంద యూత్ ఆధ్వర్యంలోగణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా కుంకుమ పూజ నిర్వహించారు.. కార్యక్రమంలో మహిళా,సోదరీమణులు పాల్గొనడం జరిగింది

శాంతి మిత్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన

తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ – 13

తొర్రూర్ పట్టణంలోని శాంతి మిత్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని మండపం లో సామూహికంగా కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు బ్రహ్మశ్రీ ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కుంకుమార్చనంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి యొక్క ఆశీస్సులు పొందినారు. ఈ కార్యక్రమంలో శాంతి మిత్ర యూత్ సభ్యులు పాల్గొన్నారు..

నడిపించే నాయకుడు... 'డా.రా యకుడు... 'డా.రామకృష్ణ'

- ఏజన్సీ ప్రజలకు ఉత్తమ వైద్య సేవలందిస్తున్న 'ముదిగొండ'

- ఏరియా ఆసుపత్రి ఖ్యాతిని నలుదిశలా చాటుతున్న వైనం

జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 13 (భద్రాచలం):

మాటల్లో ఉన్న శక్తికన్నా... మౌనంలో ఉండే శక్తి చాలా గొప్పది. నిశ్శబ్దంతో కూడా సమస్యలు పరిష్కరించవచ్చని నిరూపిస్తున్నారు... ఆసుపత్రి సూపరిండెంట్గా ఎలాంటి హంగూ, ఆర్భాటం చేయకుండా తన విధులు సక్రమంగా నిర్వర్తిస్తూనే, ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బందికి ఆదేశాలిస్తూ ఏరియా ఆసుపత్రి నిర్వహణ పలువురు మెచ్చేలా చేపడుతున్నారు. వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు సేవలందిస్తున్న భద్రా చలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ 'డా. ముదిగొండ రామకృష్ణ' సేవల గురించి 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ప్రతి రోజు వైద్యం కోసం ఎంతో మంది వస్తుంటారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ చత్తీస్గడ్, మధ్య ప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి ఎంతో మంది రోగులు వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వస్తుంటారు. 200 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణం తరువాత రోగుల తాకిడి మరింత పెరిగిందని చెప్పవచ్చు. ఈ క్రమంలో ఆసుపత్రి నిర్వహణ ఎంతో బాధ్యతతో కూడుకున్నది. భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ బాధ్యతలు చేపట్టాక ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ రోగుల మన్ననలు పొందుతున్నారు. ఎప్పటికప్పుడు వైద్యులు, సిబ్బందికి ఆదేశాలిస్తూ సేవలందేలా కృషి చేస్తున్నారు. అన్ని విభాగాల వైద్య నిపుణులను సమన్వయం చేసుకుంటూ ఏరియా ఆసుపత్రిలో కార్పోరేట్ స్థాయిలో సేవలందిస్తున్నారని పలువురు కొనియాడుతున్నారు. కార్పోరేట్ ఆసుపత్రిని తలపించేలా సౌకర్యాలు....భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కార్పోరేట్ ఆసుపత్రిని తలపించేలా ఉంది. 200 పడకల నూతన ఆసుపత్రితో పాటు పాత భవనాన్ని సైతం రోగుల సౌకర్యార్థం పలు సేవలకు వినియోగిస్తున్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అన్ని వసతులు ఏరియా ఆసుపత్రిలో ఉన్నాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ తెలిపారు. వైద్యులు, సిబ్బంది కొరత కొంత మేర ఉన్నా, ఆ లోటు రాకుండా అహోర్నిశలు కష్టపడుతూ ఈ ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కాగా భద్రాచలం ఏజన్సీకి తలమానికంగా ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ 'డా. ముదిగొండ రామకృష్ణ' మున్ముందు ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలందించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం పట్టివేత

జన సముద్రం న్యూస్,కోహెడ సెప్టెంబర్ 13: (కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామ శివారులోని పిల్లి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలి స్తున్న వాహనాన్ని పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన ఎర్రవెల్లి పరశురాములు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తన మహేంద్ర బొలెరో వెహికల్ లో తరలిస్తుండగా ఎస్సై అభిలాష్ పట్టుకొని తదుపరి చర్యల నిమిత్తం అట్టి బొలెరో వెహికల్ ని కోహెడ తాసిల్దారు కు అప్పగించారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

జాగృతి కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు

-ముఖ్య అతిథిగా హాజరైన ఎం జీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.13,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ వేడుకలను స్థానిక ఏ.ఆర్.గార్డెన్స్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంజి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల్ రవి పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డా,సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు తదితర రంగాలలో కూడా ముందంజలో ఉండాలని సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ అనే భూతంతో వేధింపులకు గురి చేయకుండా సోదర భావంతో మెలుగుతూ పై చదువుల నిమిత్తం సూచనలు సలహాలు ఇవ్వాలని తెలియజేశారు.అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి మాట్లాడుతూ విద్యార్థులు విద్యను డిగ్రీతోనే కాకుండా ఉన్నత స్థాయి చదువులను చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ప్రతి సంవత్సరం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించే క్రీడలు మరియు జాతీయస్థాయి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో జాగృతి విద్యార్థులు ఎంపిక అవుతున్నట్లు తెలియజేస్తూ,చదువుకున్న కళాశాలకు,అధ్యాపకులకుతల్లిదండ్రులకు,మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఆటపాటలు ,మిమిక్రీ, నాటికలు, సాంప్రదాయక వేషధారణ ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్య క్రమంలో కళాశాల కరెస్పాండెంట్ సింగన బోయిన మల్లేశం,కళాశాల చైర్మన్ బాలకృష్ణ రెడ్డి,కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ మణిపాల్ రెడ్డి,అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ నవీన్, అధ్యాపకులు శ్రీధర్, బాలేశ్వర్, ఎల్మారెడ్డి వెంకటరమణ, బసవరాజు, సుధా కిషోరి ,వేణు రెడ్డి, వెంకటేష్, ఉపేందర్ రెడ్డి, సాయిరాం, జ్యోతి, శ్రావణి ,శ్రీష, ,శైలేష్, శంకర్, అన్వర్, మహేష్, నవీన్,రాజు, సోనీ,బాల రాజు,ఇస్తారి,శివ,ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో పోషణ మాసం

హుజురాబాద్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13:

స్థానిక హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో పోషణ మాసం లొ భాగంగా హెల్త్ డిపార్ట్మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు అనుమాండ్ల శోభారాణి హాజరయ్యారు. పోషణ మాసం లో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమము మరియు పిల్లలకి అన్నప్రాసన మరియు అక్షరాభ్యాస కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు శ్రీమతి అనుమాండ్ల శోభారాణి చేతుల మీదుగా చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ పిల్లలు బాధపడకుండా ఉండడం కోసం అలాగే గర్భిణీలు కూడా పౌష్టికాహారం తీసుకుని పండంటి బిడ్డకు జన్మని ఇవ్వాలని వారు సూచించారు. పిల్లల విషయంలో పూర్తి బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని పిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యపరంగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు అంగన్వాడీ సెంటర్లో పిల్లలను పంపించి వారికి విద్య బుద్ధులు నేర్పాలని గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సమస్యలు రాకుండా మొదటి నుంచే హాస్పిటల్లో ఆశా వర్కర్లు ఇచ్చే సూచనల మేరకు చెకప్ చేయించుకోవాలని పూర్తి ఆరోగ్యవంతులుగా పండంటి బిడ్డకు జన్మనివ్వాలి అని దానికి సంబంధించిన ఆహార నియమాలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుగుణ , సూపర్వైజర్ రమ గ్రామ అంగన్వాడీ టీచర్లు, మహిళలు, సెర్ప్ సిఆర్పిలు ,హాస్పిటల్ సిబ్బంది, పోషణ అభియాన్ సిబ్బంది, పాల్గొన్నారు

వైభవంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రులు

-ఘనంగా కుంకుమ పూజలు

-మండపాల వద్ద అన్నదానాలు

జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 13:(కోహెడ ప్రసాదరావు) గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగాను ప్రశాంతంగానూ కొనసాగుతున్నాయి. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం లోని కోహెడ తీగలకుంటపల్లి బస్వాపూర్ రామచంద్రాపూర్ శనిగరం తదితర గ్రామాల్లో అలంకృత మంటపాల్లో గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించి నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. షోడశ ఉపచార పూజలతో పాటు వివిధ రకాల నైవేద్యాలను సమర్పిస్తూ భక్తులకు వితరణ చేస్తున్నారు. శుక్రవారం రోజున పలుచోట్ల కుంకుమ పూజలు వైభవంగా జరిగాయి. మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలోని హనుమాన్ మందిర్ ఎదురుగా వినాయక మండపం అత్యంత సుందరంగా ఏర్పాటు చేసి నిత్యపూజాదికాలతో పాటు శుక్రవారం రోజున మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమ పూజలు నిర్వహించారు. అలాగే కోహెడ లోని హనుమాన్ మందిర్ సమీపములో గల వినాయక మండపం వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. నిత్యం ఏదో ఒక మంటపము వద్ద అన్నదానాలను భజనలు కోలాటాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉండడంతో పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లి విరుస్తుంది. తీగలకుంటపల్లి గ్రామంలోని వినాయక మండపము వద్ద 18 మంది సుహా సినులు కుంకుమ పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అపర్ణ, శారద, వెంకటలక్ష్మి, పద్మ, సుజాత,

స్వప్న, రవళి, యాద మ్మ , అలాగే మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మేకల రాజిరెడ్డి, ఇట్టి రెడ్డి బాల్ రెడ్డి, ఇట్టి రెడ్డి రాజిరెడ్డి, కొమ్మిడి సంజీవరెడ్డి, కరెడ్ల బాపురెడ్డి,మెతుకు లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్, గురుకులాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 హుజురాబాద్

హుజురాబాద్ నియోజకవర్గ లో వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఎఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం ఎఐఎస్ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపద్యంలో అధిక వర్షాలు కురుస్తున్నందున జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలలో విష జ్వరాలు, సీజనల్ వ్యాదులు సోకకుండా చర్యలు తీసుకోవాలని, మురుగు నీటి కారణంగా దోమలు కుట్టడం వలన డెంగ్యూ, చికేన్ గున్యా, మలేరియా లాంటి వ్యాధులను అరికట్టడంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి విద్యార్థులకు సరైన వైద్యం అందించాలని కోరారు.

రంగారెడ్డి నల్గొండ మదర్ డైరీ నార్మల్ 6 గురు డైరెక్టర్లు గెలుపు

యాదాద్రి భువనగిరి జనసముద్రం జిల్లా ప్రతినిధి:–

రంగారెడ్డి.నల్లగొండ. పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం మధర్ డైరీ.నర్మల్ ఎన్నికల్లో భాగంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,శ్రీ బీర్ల ఐలయ్య గారి నాయత్వములో జరిగిన 6 గురు డైరెక్టర్ల ఎన్నికల్లో 6కి.6 రు గెలిచిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఈ ఎన్నిక కృషి చేసిన పాల ఉత్పత్తిదారుల చైర్మెన్ లకు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందరికీ ధన్యవాదాలు తెలిపిన ఆలేరు ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్. బీర్ల ఐలయ్య అదేవిధంగా మధుసూదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు

ముగిసిన ఊర చెరువు సర్వే

జన సముద్రం న్యూస్ భీమారం: గత ఐదు రోజులుగా కొనసాగుతున్న భీమారం ఊర చెరువు సర్వే ముగిసింది ఊర చెరువు ఆక్రమణకు గురవుతున్నట్టు స్థానికుల ఫిర్యాదు మేరకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల సమక్షంలో పూర్తిస్థాయిలో చెరువు విస్తీర్ణం శిఖం ఎఫ్.టి.ఎల్ పరిధి నీ గుర్తించి నివేదికను కలెక్టర్ అందజేయనున్నట్టు అధికారులు తెలిపారు ఈ సర్వేలో ఎమ్మార్వో సదానందం ఆర్ఐ స్రవంతి ఇరిగేషన్ డి ఈ శారద ఎస్సై రాములు మరియు అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు

అండగా నేనున్న అంటున్న యువ నాయకుడు

(జన సముద్రం)ప్రతినిధి సెప్టెంబర్13 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ని ఫోన్ కాల్ గ్రామపంచాయతీలో జువ్విగూడాకు చెందిన తుకారం అనే వ్యక్తి ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబం పేద తరగతికి చెందిన వారు గా గుర్తించి వారికి నేను అండగా ఉన్న అంటూ కావలసిన వంట సరుకులు ,నిత్యవసర సరుకులు అందించి వారిని పరామర్శించడం జరిగింది అని బీజేవైఎం మండల అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ అన్నారు . ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పాల్గొన్నారు, సమాజసేవే లక్ష్యంగా పనిచేస్తున్న ముడుగు ప్రవీణ్ ను పలువురు అభినందిస్తున్నారు.

జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

-తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:-తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారంజిల్లా కేంద్రంలో రహదారి బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు మరియు అనారోగ్యబారిన పడుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వారాలకు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రెషియో ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,జి. శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు జి.సత్యనారాయణ,పి రమేష్ పాల్గొన్నారు

హైవే అధికారుల తీరుతో పొంచి ఉన్న ప్రమాదం

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 13

మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని బోయపల్లి బోర్డ్ సమీపంలో హెచ్.పీ గ్యాస్ ముందు సర్వీస్ రోడ్డు వద్ద నేషనల్ హైవే అధికారుల తప్పిదంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. బోయపల్లి బోర్డు దాటగానే ఎండింగ్ సర్వీస్ రోడ్డు వద్ద ట్రాక్టర్లు, కార్లు, ఆటోలు క్రాస్ చేసుకొని సర్వీస్ రోడ్ లో వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. క్రాస్ చేసే చోట డ్రైనేజీ నిర్మించి అసంపూర్తిగానే వదిలేశారు. వర్షాకాలం కావడంతో కొంత భాగం సర్వీస్ రోడ్డు కోతకు గురైంది. ఇలా ఉండి చాలా రోజులైనా కూడా హైవే పెట్రోలింగ్ వాహనం గుర్తించి హైవే అధికారులకు సమాచారం ఇవ్వకపోవడం చూస్తే వీళ్లు వీధులు ఏ విధంగా నిర్వహిస్తున్నారో అర్థం చేసుకోవచ్చని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ వద్ద భారీ పైపు వేసి మట్టితో లెవెల్ చేస్తే రోడ్డు కోతకు గురికాకుండా ఉంటుందని వాహనాలు కూడా సులువుగా వెళ్లే అవకాశం ఉందని వాహనదారులు తెలుపుతున్నారు.

ఓటరు జాబితాల ప్రదర్శన

జనసముద్రం న్యూస్ భీమారం: భీమారం మండలంలోని 11 గ్రామపంచాయతీలలో శుక్రవారం రోజున గ్రామ పంచాయతీల వారీగా తయారుచేసిన ముసాయిదా ఓటర్ జాబితాలను గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు గోడలకు అంటించారు ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 14 నుండి 21వ తేదీ వరకు అధికారులకు అందజేయాలని సూచించారు భీమారం గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి ఓటర్ ముసయిదా జాబితాను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

నెమరగోముల అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు జరుపుకోవడం జరిగింది.ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలను సాదరంగా ఆహ్వానించి తాంబూలంతో సత్కరించడం జరిగింది.తల్లులందరూ ఎంతో ఉత్సాహంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారుచేసి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్ వంగూరి బాలసరస్వతి,మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు పి.వి పద్మజ,ఏ నాగమణి,ఆయా లక్ష్మీబాయి, గర్భిణీలు, తల్లులు హాజరు కావడం జరిగింది.

ప్రభుత్వ అక్రమ దాడులు, అరెస్టులకు నిరసనగా రాస్తారోకో

వెల్దండ,సెప్టెంబర్,14(జనసముద్రం న్యూస్)

వెల్దండ మండల కేంద్రంలోనీ జాతీయ రహదారి పైన వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అక్రమ దాడులను అరెస్టులకు నిరసనగా రాస్తారోకో చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల పైన బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన అక్రమంగా దాడులను చేస్తూ అక్రమంగా అరెస్టులను చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అందిస్తామని చెబుతూ ప్రజలను తీవ్రమైన అన్యాయాన్ని గురి చేయడం జరుగుతుంది. దీనిపై ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు బనాయిస్తూ వారిని అరెస్టు చేయడం దాడులు చేయడం జరుగుతుంది.నిన్న హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. కావున ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా తమ పరిపాలనను కొనసాగిస్తూ అక్రమ దాడులను అరెస్టులను ఆపాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ రాములు నిరంజన్ మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, నరసింహ, మండల నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి,అజిలాపూర్ యువ నాయకులు రమేష్ గౌడ్ గణేష్, మాజీ వార్డ్ మెంబర్ జంగిలి ప్రసాద్ పోలే అశోక్ జోగు రవికుమార్ జంగిలి ప్రవీణ్ బక్క నాయక్ ఈదులపల్లి శ్రీనివాసులు మీసాల రాజు ఈదులపల్లి జగన్ మంగళగిరి సత్యం శ్రీనివాస్ ముదిరాజ్ మట్ట శ్రీనివాసులు పిల్లి శ్రీను

ముదిరాజ్ మందిరం మల్లేష్ శ్రీను ముదిరాజ్ పోలే శేఖర్ కొండల్ యాదవ్ నాగేష్ తానయ్య కళాకారుడు వెంకట్ ఏకుల శ్రీనివాస్ భూషరాజ్ వరుణ్ కుమార్ యువ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మధిర మండలం కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ తొలి తరం నాయకులు గద్దల

వెంకటేశ్వరరావు అలియాస్ హక్కులు మాదిగ గారి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 13, హక్కుల మాదిగ గారి కుటుంబాన్ని పరామర్శించి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ జాతీయకమిటీ ఉపాధ్యక్షులు వంగూరి ఆనందరావు మాదిగ గారుఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడి కత్తుల ఈదయ్య మాదిగ గారు ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై అకాల మరణం పొందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తొలి తరం నాయకులు గద్దల వెంకటేశ్వరరావు అలియాస్ హక్కులు మాదిగ కుటుంబాన్ని పరామర్శించి హక్కులు మాదిగచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైడికత్తుల ఈదయ్య మాదిగ ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ మాట్లాడుతూ గద్దల హక్కు లు మాదిగ ఉద్యమ తొలిదశలో రాజ్యాధికారంలో భాగంగా మధిర నియోజకవర్గం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటి దండోరా అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తిగా నిలిచినారని ఈ సందర్భంగా తెలియజేసినారుమందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో హక్కుల లు మాదిగ ఈ పోటీలో నిలబడటం జరిగిందని స్పష్టం చేసినారు ఆనాటి పరిస్థితుల్లో మధిర మండల కేంద్రంలోని హక్కులు మాదిగ ఇల్లే ఒక రాజకీయ ప్రయోగశాల గా మధిర నియోజకవర్గానికి తలమానికంగా నిలిచిందని చెప్పినారు రాష్ట్రవ్యాప్తంగా హక్కు లు మాదిగ గెలుపు కోసం పనిచేయటానికి వచ్చిన నాయకులు కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకున్న వ్యక్తిగా

మిగిలారని ఈ సందర్భంగా గుర్తు చేశారు హక్కులు మాదిగ గారు లేని లోటు జాతికి తీరనిలోటని హక్కులు మాదిగ కుటుంబానికి ఎమ్మార్పీఎస్ జాతీయ రాష్ట్ర జిల్లా మండల కమిటీల ద్వారా ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసినారు హక్కులు మాదిగకు ఇద్దరు కూతుర్లు కుమారుడు విక్రమ్ భార్య మాణిక్యం కలర్ ఈ సంతాప కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ మండల అధ్యక్షులు రాజేష్ మాదిగ దాసు మాదిగ నరసింహారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు

దేవాలయ వార్షికోత్సవం కు కోటినామజపం

-పెద్ద సంఖ్యలో స్పందించిన భక్తులు

జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 13: (కోహెడ ప్రసాదరావు) భూపాలపల్లి జిల్లా పెద్దతూండ్ల గ్రామంలోని శ్రీ హనుమత్ సహిత శ్రీ రాజరాజేశ్వరీ పంచాయతనదేవాలయం త్వరలో 75వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని కోటి నామ జపానికి పిలుపునిచ్చారు. ఈ శరన్నవరాత్రులతో మొదలుకొని కోటి లలితా సహస్రనామపారాయణం చేయాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, విశ్రాంత ఉపన్యాసకులు, ఆధ్యాత్మిక గురువులు కీఎంశేఎంశ్రీ మోతేరాం విశ్వనాథం శిష్యగణం సంకల్పించినారు. వీరి శిష్యులలో అగ్రగన్యులైన లోకే రాము ఈ సంకల్పం నిర్విఘ్నతా పూర్వకంగా నెరవేరాలని ఆకాంక్షిస్తూ,ఈ భాద్రపదశుక్లపౌర్ణమి వరకు కోటినామజపం చేస్తున్నట్లు తెలిపారు. ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి మొదలుకొని దసరా వరకు జరిగే నవరాత్రి ఉత్సవాలలో వార్షికోత్సవం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతము తాము తలపెట్టిన కోటి నామ జప బృహత్కార్యక్రమంలో భాగస్వాములై శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు నగరాలలోని ఆధ్యాత్మిక గురువు మోతే రామ్ విశ్వనాథం శిష్యగణం స్పందించి లలితా పారాయణం గణపతి విష్ణు తదిత రూ దేవతల నామ జపాన్ని అనుకున్న దానికంటే ఎక్కువగా నిర్వహించారు. అలాగే బెంగళూరు, మద్రాస్ వంటి పట్టణాల నుండే కాకుండా దేశ విదేశాలలో ఉన్న ఆయన శిష్యగణం నామజపలో పాల్గొన్నారని లోకే రామ్ వివరించారు. పంచాయతనదేవతలైన లలిత, విష్ణు, శివ, గణపతి, సూర్య దేవతల్లోతమ ఇష్టదేవతా సహస్రనామపారాయణం చేయాలని తొలుత కోరారు.పారాయణం ఇంట్లో ఐనా, బృందంతో సామూహికంగానైన పారాయణం చేసి, తమ వాట్సాప్ గ్రూపు అడ్మిన్లకు సంఖ్య పోస్టు చేయాలని సూచించారు. పారాయణం, సెప్టెంబరు 7వ తేదీ (గణేశచతుర్థి) శనివారం నుండి, సెప్టెంబరు 18 ఉదయం (భాద్రపద శుక్ల పౌర్ణమి) ఉదయం 8.00 గంటల వరకు చేయవచ్చునని ఆయన తెలిపారు.

వాట్సాప్ గ్రూపులో కోటి సంఖ్య అవగానే ఆర్గనైజర్స్ అందరికి తెలియజేస్తారని వివరించారు.ఒకటి లేదా మూడు లేదా ఐదు లేదా ఏడు ఇలా మీ శక్తి మేరకు బేసి సంఖ్యలో పాఠాలు ఆ రోజు వాట్సాప్ గ్రూపులో పోస్టు చేయాలని సూచించారు."పెద్దతూండ్లగ్రామస్థిత శ్రీ రాజరాజేశ్వరీ ప్రీత్యర్థం ఏక/త్రి/పంచ/సప్త/నవ వారే పారాయణం కరిష్యే" ... అని సంఖ్యను చెప్పుకొని పారాయణం ప్రారంభించాలని కోరారు. తమ పిలుపుకు స్పందించిన భక్తజనం స్పందించే నామ జపం లో పాలు పంచుకుంటున్నారని తెలిపారు. త్వరలో 75వ వార్షికోత్సవం జరుపుకుంటుందని, అక్టోబర్ 3నుండి జరిగే నవరాత్రి ఉత్సవాల్లో మరో కోటి పారాయణం గుడిలో జరగనుందని అన్నారు.నవరాత్రుల్లో ఈ పారాయణంలో దశాంశం హోమం కూడ జరుగుతుందని, గుడికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరు శ్రీచక్రార్చన చేసిన పసుపు కుంకుమలతో పాటు హోమభస్మం సంపాతాజ్యం పొందవచ్చునని సూచించారు. ప్రస్తుతం కోటి నామ జపం పారాయణం నడుస్తున్నందున స్పందిస్తున్న భక్త జనానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అవినీతి, అక్రమాలకు పాల్పడుతు, వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తూ,

జిల్లా విద్యాశాఖను బ్రష్టు పట్టిస్తున్న ఎంఈఓ ఫుల్ చంద్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్

బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 మహబూబాబాద్ జిల్లాలో డీఈవో కార్యాలయంలో రాజేశ్వర్ ను కలిసి ఎంఈఓ ఫుల్ చంద్ పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసిన అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ ఎంఈఓ గా విధులు నిర్వహిస్తున్న ఫుల్ చంద్ అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ, జిల్లాలో విద్యాశాఖను బ్రష్టు పట్టిస్తూ, గిరిజన సంఘాల నాయకులు తప్పుదోవ పట్టిస్తున్న ఒక గిరిజన మహిళను అన్యాయానికి గురి చేస్తున్న ఎంఈఓ ఫుల్ చల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కురివి మండలం టేకుల తండా గ్రామ పంచాయతీకి చెందిన గుగులోతు వీరభద్రం. ఎల్ ఎఫ్ ఎల్. హెచ్ ఎం. ఎంపీపీ ఎస్ పెద్ద కృష్ణాపురం, గార్ల మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వం ఉపాధ్యాయుడికి గత 30 సంవత్సరాల క్రితం రేపుల తండా కు చెందిన గుగులోతు సుగుణ అనే మహిళతో వివాహం జరిగింది. వారిద్దరికీ ఇద్దరు సంతానం కలిగింది. అనంతరం ఇద్దరి మనస్పర్ధలవల్ల ఒకరికొకరు దూరంగా ఉంటూ సుగుణ ఒంటరిగా ఉంటూ తనతో పాటు తన కుమారునితో కలిసి జీవనం కొనసాగుతున్న తరుణంలో గుగులోతు వీరభద్రం తన మొదటి భార్య అయిన సుగుణకు విడాకులు ఇవ్వకుండానే చట్టానికి విరుద్ధంగా గుగులోతు సరోజ అనే మహిళను రెండవ పెళ్లి చేసుకున్నాడు. వారికి ఇద్దరు సంతానం మేఘన మరియు రాజేశ్వరి వీరి ముగ్గురి పేర్లను తన హెల్త్ కార్డులో వీరభద్రం నమోదు చేయించుకున్నాడు. ఇట్టి విషయంపై గత 20 సంవత్సరాల పోరాటం చేస్తున్న కూడా వీరభద్రం తన డబ్బు బలంతో, రాజకీయ బలంతో వ్యవస్థను, అధికారులను తప్పుదుదోవ పట్టించుకుంటూ వచ్చాడు. ఈ విషయంపై గుగులోతు సుగుణ లంబాడి సంఘాల నాయకులను కలిసి తనకు న్యాయం చేయాలని విన్నవించుకోగా కుల సంఘాల నాయకులు అప్పటి డీఈఓ ను కలిసి సుగుణతో వినతి పత్రం అందజేసిన అనంతరం సంబంధిత ఎంఈఓ కు పూర్తిస్థాయిలో విచారణ చేయమని మేము రూపంలో ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తదనంతరం ఎంఈఓ ఫుల్ చంద్ నిర్లక్ష్యంగా వహిస్తూ ఒక నెల తర్వాత టేకుల తండా నల్లెల గ్రామం కు వెళ్లి తండ ప్రజల సమక్షంలో ప్రజా దర్బార్ రూపంలో విచారణ చేసిన అనంతరం ఎంఈఓ ఫుల్ చంద్ మరల ఉపాధ్యాయుడు అయిన వీరభద్రం వద్ద వెళ్లి అతనితో లోపాయికారంగా మాట్లాడుకుని, లంచాలకు కక్కుర్తి పడి టేకుల తండాలో ప్రజల సమక్షంలో జరిగిన విచారణను వదిలేసి కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయుడు వీరభద్రం ఇచ్చిన వాంగ్మూలం మాత్రమే రిపోర్టులో అసంపూర్తిగా డీఈవో కు

ఇవ్వడం జరిగింది.ఈ విషయంలో గుగులోతు సుగుణ మరియు కుల సంఘాల నాయకులైన మేము అభ్యంతరం తెలియజేయగా మరల తేదీ 24 -8 -2024 న ఆర్ సి నెంబర్ 2065/ ఎ3/2024 అనే రెండవసారి మేమో రూపంలో మరల సమగ్రమైన విచారణ చేయమని డి ఈ ఓ కోరగా ఈ విషయంలో జాప్యం అవుతున్నందున మరల ఈరోజు డీఈఓ ను వివరణ అడగగా సంబంధించిన రిపోర్టు ఇంకా రాలేదని తెలిపారు. ఈ విషయంలో ఎంఈఓ ఫుల్ చందు ను ఫోన్ చేసి అడగగా అట్టి రెండవ మెమో నాకు అందలేదని తప్పు దోవ పట్టిస్తున్నాడు. ఈ విషయంలో డీఈఓ ఆఫీస్ లో అవుట్ వార్డులో పరిశీలించగా 24 -8 - 2024 తేదీన ఎంఈఓ కు ముట్టినట్లు తేలింది. ఈ విధంగా కుల సంఘాల నాయకులను మరియు ఒక గిరిజన మహిళను తప్పుదోవ పట్టిస్తూ, లంచాలకు ఆశపడి తప్పుడు రిపోర్టులను అందిస్తూ జిల్లా విద్యాశాఖ వ్యవస్థను బ్రష్టు పట్టిస్తున్న ఎంఈఓ ఫుల్ చందు పై వెంటనే చర్యలు తీసుకొని గిరిజన మహిళ అయినా గుగులోతు సుగుణ కు సమగ్రమైన విచారణ రిపోర్టు ఇప్పించి న్యాయం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ నుండి డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో భవిష్యత్తులో ఎంఈఓ కార్యాలయం ముందు భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమా నాయక్, మంగీలాల్ నాయక్, బాధిత మహిళ గుగులోతు సుగుణ తదితరులు పాల్గొన్నారు

బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఘనంగా హిందీ భాషా దినోత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 13

మహబూబాబాద్ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల హిందీ ఉపాధ్యాయులు మాడిశెట్టి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ హిందీ భాష భారత దేశంలో ఎక్కువగా మాట్లాడే భాష అని, హిందీ భాష దేశ ఐకమత్యానికి ప్రతీక అని అన్నారు. హిందీ భాష తెలియనట్లయితే మనం దేశంలో పర్యటనలు చేయలేమని, హిందీ ప్రతి ఒక్కరు తప్పకుండా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇంతటి ప్రాధాన్యం గల హిందీ భాషను 1949 సెప్టెంబర్ 14న భారత రాజ్యాంగం జాతీయ భాషగా గుర్తించి గౌరవించిందని అందువలన దేశంలో ప్రతి సంవత్సరం హిందీ భాషా దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. హిందీ భాషా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలోని 6 నుండి 8వ తరగతి విద్యార్థులకు వివిధ విభాగాలలో హిందీ భాష పై పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి మౌనిక, జి పవన్ రాజ్, వి శ్రీదేవి, బి కృష్ణమూర్తి, బొడ్డుపల్లి శంకర్, రాచకొండ ఉపేందర్, బానోతు శంకర్, శివ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను పంపిణీ చేసిన డి ఎం శ్రీధర్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 13 సెప్టెంబర్

మల్కాజిగిరి జిల్లా పరిషత్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులను చదువులో ప్రోత్సహించడానికి ఉడత భక్తిగా ఏ డి సి నరసింహ, మహమ్మద్ రషీద్, శ్రీను, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు సంవత్సరం పాటు ఉచిత బస్ పాస్ లను శుక్రవారం పాఠశాల ప్రిన్సిపల్ విల్లియమ్స్ సమక్షంలో రాణిగంజ్ డిపో మేనేజర్ శ్రీధర్ చేతుల మీదగా 100 మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాణిగంజ్ డి ఎం శ్రీధర్ మాట్లాడుతూ, కొంతమంది పేద విద్యార్థులు రవాణా సౌకర్యం లేక మధ్యలోనే చదువు మానేస్తున్నారని, అలాంటి విద్యార్థులకు చేయూతనివ్వడానికి తమ సిబ్బంది విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అందజేయాలని మంచి ఆలోచనతో ముందుకు వచ్చిన తమ సిబ్బందిని అభినందించారు. విద్యార్థులు బస్సులు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ విలియంస్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు బస్సు పాసులు అందజేసిన రాణిగంజ్ డిపో మేనేజర్ శ్రీధర్, వారి సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో రాణిగంజ్ డిఎం శ్రీధర్, ఎడిసి నరసింహ, మహమ్మద్ రషీద్, శ్రీను, ధర్మేందర్, కండక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి: పోస్టర్లను ఆవిష్కరించిన ఐఎఫ్టియు నాయకులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 13

మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో ఆవిష్కరించడం జరిగింది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సెప్టెంబర్ 30న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద రెండు ఐ ఎఫ్ టి యు లు నిర్వహించే మహాధర్నా ను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్లను మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా రెండు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ శివారపు శ్రీధర్ జిల్లా కార్యదర్శి హలావత్ లింగన్న లు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను, పౌరుల స్వేచ్ఛకు ప్రశ్నించే గొంతులను సంస్థలను ఉద్యమాలను అణిచివేసే 3 నేర చట్టాల సవరణలను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ,స్కీం వర్కర్లను పర్మినెంట్ చేసి,కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.హమాలీ,మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈసమస్యల పరిష్కారంకై సెప్టెంబర్ 30న హైదరాబాద్ లో భారీ ప్రదర్శన,ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఇందులో భాగంగా సెప్టెంబర్ 19న ఖమ్మంలో ఐఎఫ్టియు రెండు తెలంగాణ రాష్ట్ర కమిటీలు నిర్వహించే ఉమ్మడి ఖమ్మం,వరంగల్,నల్గొండ జిల్లాల స్థాయి ప్రాంతీయ సదస్సును అన్ని రంగాల కార్మికులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో రెండు ఐఎఫ్టియు సంఘాల జిల్లా నాయకులు ఎండి జబ్బార్ మాదంశెట్టి నాగేశ్వరావు లక్ష్మయ్య రాము పాల్గొన్నారు. ఉద్యమాభి వందనాలతో.. .పర్వత కోటేష్ శివారపు శ్రీధర్

అక్రమ అరెస్టులను ఖండిస్తున్న బొక్క జైపాల్ రెడ్డి,రాచమల్ల శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై నిన్న హైదరాబాదులో కాంగ్రెస్ గుండాలు దాడిచేసిన ఘటనకు.కౌశిక్ రెడ్డికి మద్దతుగా గురువారం రోజున హైదరాబాద్ కు బయలుదేరుతున్న సందర్భంగా ముందస్తుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించినారు.ఈ సందర్భంగా బీబీనగర్ మండల మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ పక్క ప్లాన్ తోనే కాంగ్రెస్ గుండాలు దాడి వందల మంది రౌడీలు కోడిగుడ్లు,రాళ్లతో తోనే వచ్చి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేశారని వారు విమర్శించారు.పూర్తిగా ప్రభుత్వం పోలీసుల సహకారంతో కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన ప్రయత్నం జరిగిందని ఎద్దేవా చేశారు.ఇలాంటి చిల్లర చేష్టలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని చూస్తే జాలేస్తుందని అక్రమ కేసులు దాడులతో బెదిరించాలని చూస్తే అంతకన్నా మూర?త్వం మరొకటి ఉండదని హెచ్చరించారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి తెగబడిన కాంగ్రెస్ గుండాలపై హత్య ప్రయత్నం కేసు నమోదు చేయాలని వారు అన్నారు.ఈ దాడికి సహకరించిన స్థానిక పోలీసులు అధికారులు వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.అరెస్టు అయినవారిలో మండల ప్రధానకార్యదర్శి చింతల సుదర్శన్

రెడ్డి,కొలను దేవేందర్ రెడ్డి,జక్కి నాగేష్, చీర ఐలయ్య,కొంతం భాస్కర్ గౌడ్,సోము రమేష్, డబ్బీ కార్ రాజేశ్వర్, ఆల్వా బలవంత రెడ్డి,ఆల్వా లింగారెడ్డి,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, మంచాల నాగేష్, కనకబోయిన రాజమల్లేష్, నరసింహ చారి,దేవేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లుకు సిద్ధంగా ఉండాలి

సెప్టెంబర్ 17,న ఘనంగా ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 మహబూబాబాద్ జిల్లా లో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జనం, ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు రెవెన్యూ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహబూబాబాద్ పట్టణంలో నిజాం చెరువు, తొర్రూరులో పెద్ద చెరువు, మరిపడలో మాకుల చెరువు, డోర్నకల్ బతుకమ్మ చెరువు, అలాగే గ్రామపంచాయతీ పరిధిలో సూచించిన చెరువులలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు చేయడం జరిగిందని, శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, సౌకర్యం, గజఈతగాళ్లను, లైఫ్ జాకెట్ లను, సిద్ధం చేసుకోవాలన్నారు. గణేష్ మండపాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, విద్యుత్ ప్రమాదాలు, తదితర విషయాలపై స్థానిక గణేష్ ఉత్సవ కమిటీలు, పోలీస్ రెవెన్యూ మున్సిపల్ గ్రామపంచాయతీ సిబ్బందిలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఊరేగింపు జరిగే దారులను ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని చెరువుల వద్ద భారీ కేడ్స్, నిర్మించాలని, ట్రాఫిక్ రూట్ మ్యాపు ప్రకారం నిమజ్జనం నిర్వహించాలని సూచించారు, మండపాల వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనంపై ప్రత్యేక బృందాలను షిఫ్టులవారీగా నియమించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సూచించబడిన చెరువులలో మాత్రమే నిమజ్జనం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో వాగులలో నిమజ్జనం చేయకూడదని సూచించారు.సెప్టెంబర్ 17,ప్రజాపాలన దినోత్సవం

ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉండాలన్నారు.ప్రభుత్వం సూచించిన ప్రకారం ముఖ్య అతిథి చేత జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలు ఎగరవేయాలని, ఆరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, వేడుకలకు వచ్చే అతిథులు,మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు పక్కా ప్రణాళికతో నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు, ఎన్పీడీసీఎల్, జడ్పీ సీఈఓ నర్మదా, ఈఈ ఆర్ అండ్ బి, ఐ బి, భీమ్లా నాయక్, సమ్మిరెడ్డి, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు, ఎక్సైజ్ ఫైర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపర్డెంట్ మదన్ మోహన్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను గూగుల్ ఎర్త్ ద్వారా కె ఎంఎల్ మ్యాప్ రిపోర్టులను పంపాలని తహసీల్దార్లను, సర్వేయర్లను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 13:

ప్రభుత్వ భూములను గూగుల్ ఎర్త్ ద్వారా కె ఎంఎల్ మ్యాప్ రిపోర్టులను పంపాలని తహసీల్దార్లను, సర్వేయర్లను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. బుధవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో ప్రభుత్వ భూములను గూగుల్ ఎర్త్ ద్వారా కె ఎంఎల్ మ్యాప్ పై అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ భూములను తప్పనిసరిగా గూగుల్ ఎర్త్ ద్వారా కె ఎంఎల్ మ్యాప్ రిపోర్టులను తయారు చేసి ఆర్డిఓల ఆమోదంతో పంపాలని తహసీల్దార్లను, సర్వేయర్లను ఆదేశించారు. గ్రామాల వారీగా కె ఎంఎల్ మ్యాప్ రిపోర్టులను తయారు చేయాలని కలెక్టరు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓలు, తహసీల్దార్లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల వారిగా ఓటర్ ముసాయిదా జాబితా విడుదల

-జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రామ పంచాయతీల వారీగా ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ఎన్ని కల కమిషన్ ఆదేశాల మేరకు ఈ రోజు ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందని,గ్రామ పంచాయ తీలు,ఎంపీడీ వోకార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లో జాబి తాలను ప్రదర్శించడం జరిగిందని,ఓటరు ముసాయిదా జాబితాపై రేపు 14వ తేదీ నుంచి 21 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని,26వ తేదీన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ముసాయిదా ఓటర్ల జాబితాల సవరణపై ఈనెల 18 తేదీన జిల్లాస్థాయిలో,19 తేదీన మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటుచేసి వారి సూచనలు,సలహాలు తీసుకోవడం జరుగుతుందని,28వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు.

వినాయక నిమజ్జనానికి ప్రదేశాన్ని పరిశీలించిన మండల అధికారులు

జన సముద్రం న్యూస్ గాంధారి సెప్టెంబర్ 13

గాంధారి మండల కేంద్రంలో ఈ నెల 15, 16 తేదీలలో జరిగే గణేష్ నిమజ్జనాల యొక్క శోభయాత్ర రూట్ మరియు నిమజ్జనం చేయు ప్రదేశంను పరిశీలించిన గాంధారి మండల తహసిల్దార్ సతీష్ రెడ్డి ఎంపీడీవో రాజేశ్వర్ ఎస్ఐ ఆంజనేయులు మరియు పంచాయతీ సెక్రెటరీ నాగరాజు పాల్గొన్నారు

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

జన సముద్రం న్యూస్ గాంధారి సెప్టెంబర్ 13

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి (72) గారు శ్వాస కోశ వ్యాధితో న్యూడిల్లీ ఎయిమ్స్ లో చికిత్స తీసుకుంటం ఈరోజు మరణించడం బాధాకరం. ఆయనకు సిపిఎం పార్టీ గాంధారి కమిటీ గాంధారి కాట్రోత్ ప్రకాష్ సంతాపం వ్యక్తం చేశారు. వారి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు . పార్లమెంటు లో ప్రజాసమస్యలు ప్రస్తాయించటం , దేశంలోని ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులు ప్రస్తావించటంలో ప్రముఖ పాత్ర పోషించారు. వారు ఇచ్చే సూచనలు పాలక ప్రతిపక్షాలకు దిక్సూచి . వారి మరణం దేశ ప్రజలకు తీరనిలోటు ఆయన చూపినా బాటలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు కామారెడ్డి జిల్లా గాంధారి మండలం కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు సంతానం తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండలం కార్యదర్శి సాయిలు మదు, రాములు పాల్గొన్నారు వారి బౌతిక కాయం 14 వ తేదీ ఉదయం 10 గంటల నుంచి రెండు గంటల వరకు ఢిల్లీ లోనీ పార్టీ కేంద్ర కార్యాలయం ఏకేజీ భవన్ లో సందర్శనార్థం ఉంచబడుతుంది. అనంతరం ఆయన కోరిక మేరకు ఆయన భౌతిక దేహాన్ని ఎయిమ్స్ ఆసుపత్రికి ఇవ్వడం జరుగుతుంది.

మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ పోరిక బలరాం నాయక్ ఆకస్మిక తనిఖీలు

- అనారోగ్యంతో బాధపడుతున్న భాధితులను పరామర్శించిన ఎంపీ

- భాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీ ఆదేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ శ్రీ పోరిక బలరాం నాయక్ కేసముద్రం మండల ఇంటికన్నె గ్రామానికి చెందిన తాడబోయిన విజయ్ అకాల వర్షాలతో ఇంట్లో కి నీరు వచ్చి తీవ్ర నష్టం కలగడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నం చేసుకోగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పరామర్శించిన ఆయన ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు మరియు భాదుతులకు అందుతున్న వైద్య సేవల గురించి రోగులను, స్థానికులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి వైద్యులతో సమావేశమైన ఎంపీ బలరాం నాయక్ రోగులకు అందిస్తున్న వైద్య సౌఖర్యాలను ఆరా తీశారు.రోగుల పట్ల భాధ్యతతో వైద్యులు, సిబ్బంది మెలగాలని తెలిపారు. అదే విధంగా అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామాల్లో మరియు ఆసుపత్రిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య సమన్వయం ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెడెంట్ డాక్టర్ శ్రీనివాస్,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ లకావత్,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి,టిపిసిసి మెంబర్ గూగులోత్ దస్రు నాయక్,గూడూరు మాజీ సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్.వెంకటేశ్వర్లు,కదిరే సురేందర్,వెంకట్ నాయక్,వంశి నాయక్,యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఆమిదాల శ్రీకాంత్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆమిదాల శ్రీకాంత్ గౌడ్.వారితోపాటు యువజన నాయకుడు కొలిచెలిమ అనిల్ కుమార్,వంగూరి సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం పోరాడిన విప్లవ నేత సీతారాం ఏచూరి

ఉపాధి హామీ పథకం రూపకల్పన చేసి గ్రామీణ పేదలందరికి అండగా నిలిచిన పోరాట యోధుడు ఏచూరి

-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తరపున సంతాపం తెలియజేస్తున్నాము

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:-వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం పోరాడిన విప్లవ నేత సీతారాం ఏచూరి అని,యూపీఏ ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం రూపకల్పన చేసి గ్రామీణ పేదలందరికి అండగా నిలిచిన పోరాట యోధుడు ఏచూరి అని,వారి మృతికి తెలంగాణ వ్యవసాయ కార్మిక యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున సంతాపాన్ని ప్రకటిస్తూ వారి ఆశయాలను కొనసాగిస్తామని జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బొల్లు యాదగిరి,కొండమడుగు నర్సింహ్మలు తెలియజేశారు.శుక్రవారం సుందరయ్య భవన్, భువనగిరి లోని సంఘం జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ ఏచూరి విద్యార్థి దశ నుండి అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప పోరాట యోధుడు అన్నారు.అనంతరం కార్మికుల,కర్షకుల హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి ముందుండి నడిపిన అలుపెరుగని పోరాట వీరుడని అన్నారు. పార్లమెంటు రంగంలో కూడా అనేక అంశాలపై పార్లమెంటులో ప్రజల పక్షాన చర్చలు చేసి అనేక హక్కులు,చట్టాలను సాధించే దాంట్లో ముందు పీటలు ఉన్నారని అన్నారు. సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా జాతీయ సమైక్య సమగ్రతల కోసం,మత సామరస్యం కోసం,లౌకిక ప్రభుత్వాలు ఏర్పాటు కోసం,అనేక వామపక్ష లౌకిక ప్రజాతంత్ర పార్టీలను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్వహించడంలో కీలక పాత్ర వహించారని,మతోన్మాదాన్ని ఎండగ ́డుతు భారత రాజ్యాంగాన్ని కాపాడడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. నేడు ఆయన మరణం భారత ప్రజలకు ,కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కూలీలకు, వామపక్ష లౌకిక శక్తులకు తీరని లోటని వారి ఆశయ సాధన కోసం పని చేస్తామని వారు తెలియజేశారు.

ఇందుర్తి లో ఆయుష్ యునాని ఆధ్వర్యంలో ఉచిత వృద్ధాప్య వైద్య శిబిరం

చిగురు మామిడి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13:

చిగురుమామిడి మండలం ఇందుర్తీ గ్రామం లో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం రోజున ప్రభుత్వ యునాని వైద్యశాల ఆధ్వర్యంలో డిపార్మెంట్ ఆఫ్ ఆయుష్ తెలంగాణ ప్రభుత్వం దాదాపు 200 మందికి 50 వయసు పై బడిన వృద్దులకు వృద్దాప్య వైద్య శిబిరం నిర్వహించారు.ఈ క్యాంప్ నందు రక్తపోటు, మధుమేహం,షుగర్, కీళ్ల నొప్పులు, నడుమునొప్పి, అర్శ మొలలు వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫార్హన ఖాతూన్, జిల్లా ప్రోగ్రాం అధికారి జి.ప్రవీణ్ కుమార్, పా ర్మాసిస్ట్ లు విద్య సాగర్ ఎం ఎన్ ఓ రమేష్ ఎ.ఎన్.మ్ కవిత సూపర్వైజర్ హేమలత లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు ఆశ వర్కర్స్ లక్ష్మి, నాగ రాణి,కమల,మరియు గ్రామ ఆరోగ్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

టిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలి :- జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 13

టిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు సరికావని టిఆర్ఎస్ జన్నారం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ జనార్ధన్ అన్నారు. శుక్రవారం జన్నారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడారు.హైదరాబాదులో నీ మాజీ మంత్రి హరీష్ రావు తో పాటు పలువురు ఎమ్మెల్యేలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు భరత్,వినయ్, మున్వార్ అలీ ఖాన్, శ్రీనివాస్ గౌడ్, కే శ్రీధర్ రావు, విజయ ధర్మ,పజిల్ ఖాన్ ఉన్నారు

భారీ వర్షాలకు ఇండ్లు ధ్వంసమైన కుటుంబాలను పరామర్శించిన న్యూడెమోక్రసీ బృందం.

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం రామచంద్ర పురం పంచాయతీలో రామగుండాల, పెంకు తండా, కొత్త తండా గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేక ఇండ్లు దెబ్బ తిన్నాయి. కొన్ని ఇండ్లు పూర్తిగాను మరి కొన్ని పాక్షికంగాను ధ్వంశమయ్యాయి. ఈరోజు సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ బృందం ఆ పంచాయతీలో పర్యటించి బాధితులని పరామర్శించింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ప్రసంగిస్తూ కొత్తతండా పెంకుతండాలలో సుమారు 15 ఇండ్లు వర్షాలకు దెబ్బతిన్నాయని వారందరికీ ప్రభుత్వం నూతన ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాధికారులు ఆ పంచాయతీలో 2,3 మాత్రమే కూలినట్లు రికార్డులో చూపిస్తున్నారని, సమగ్ర పరిశీలన జరిపి భారీ వర్షాల వలన ఇండ్లు దెబ్బ తిన్న వారందరినీ ఆదుకోవాలని ఆయన అన్నారు. పంటలు నష్టపోయిన వారిని సైతం ఇంతవరకు అధికారులు సందర్శించలేదన, వర్షాలకు నష్టపోయిన పంట పొలాలన్నిటికీ నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకునిత్యావసర సరుకులు అందజేత.. .రామ గుండాల, కొత్తతండా, పెంకుతండాల లో ఇండ్లు పూర్తిగా ధ్వంసమైన నాలుగు కుటుంబాలకు న్యూడెమోక్రసీ బృందం నిత్యవసర వస్తువులు బట్టలు అందజేసింది. బయ్యారంకు చెందిన దాతలు చల్లగుండ్ల గోపయ్య గారు, కత్తి రమేష్ గార్ల సహకారంతో బియ్యం, పప్పు, మంచి నూనె, ఉల్లిగడ్డలు, చింతపండు,

చద్దర్లు బట్టలు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బానోతు నరసింహ, పార్టీ ప్రజాసంఘాల నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, భూక్య రాము, గుగులోతు ధర్మ, సజ్జా జలేంధర్, చందనబోయిన ఉపేందర్, దొండ మల్లయ్య, గట్ల లచ్చయ్య, హరిచంద్, మాడే రంగయ్య పాల్గొన్నార.

అధికారం దక్క లేదని అక్కస్ తోనే జగన్ భారీ కుట్రకు తెగింపు : యాగంటి మల్లికార్జునరావు.

జన సముద్రం న్యూస్ మాచర్ల సెప్టెంబర్ 13. అధికారం దక్కలేదనే అక్కస్ తోనే వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలపై కక్షగట్టి, పగ తీర్చుకునేలా బోట్లతో ఢీ కొట్టి బ్యారేజీని కూల్చేందుకు కుట్రపన్నాడని, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో గురువారం యాగంటి మల్లికార్జునరావు విలేకరులతో మాట్లాడుతూ, వృద్ధాప్య వయసులో కూడా తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారగణంతో, వరద బాధితులను ఆదుకున్నారన్నారు. లక్షలాదిమందిని జల సమాధి చేసేందుకు 50 టన్నుల బరువైన 3 బోట్లను వరద నీటిలో వదిలి, బ్యారేజీని కూల్చేందుకు జగన్ ఆలోచనలు దుర్మార్గం అన్నారు. మచ్చలేని చంద్రబాబుపై బురదజల్లేందుకు జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా, ప్రజలు నమ్మరన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పురోగతి జరుగలేదన్నారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వంలో బుడమే రు కాలువ మరమ్మత్తులకు కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తే, ఆ టెండర్లను జగన్ ఎందుకు రద్దు చేశాడో సమాధానం చెప్పాలన్నారు. బుడమేరు భారీ వరద ఉద్ధృతికి కారణం జగన్ తప్పిదమేనన్నారు. ఉద్దేశపూర్వకంగానే బోట్లను వరదనీటిలో వదిలారని అధికారుల విచారణలో తేటతెలమైందన్నారు. అప్పుడు బాబాయ్‌ని చంపి గుండెపోటుగా చూపించారని, ఇప్పుడు బ్యారేజీని బోట్లతో ఢీకొట్టించి ప్రమాదంగా చిత్రీకరించడం జగన్ కు అలవాటుగా మారిందన్నారు. భారీ విపత్తుతో విజయవాడ ప్రజలంతా అల్లాడుతుంటే ప్రభుత్వానికి సహకరించి ప్రజలను ఆదుకోవాల్సిన జగన్, వంద తప్పులు చేసి జైళ్ళపాలైన తన పార్టీ నేతల వద్దకు వెళ్లి, ప్రజాక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం చంద్రబాబుపై విమర్శలు చేయడం హేయమన్నారు. ఇప్పటికైనా జగన్ ధోరణి మార్చుకోవాలన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలంతా నరకం చూసారని, జగన్ చేసే కుట్ర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజలకు కావలసింది స్వేచ్ఛ, సంక్షేమం, అభివృద్ధి అని, అది సీఎం

చంద్రబాబు తోనే సాధ్యమని ప్రజలు నమ్మి విశ్వాసంతో ఉన్నారన్నారు. తన 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో అధికారం ఇచ్చిన ప్రజలపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించిన ముఖ్యమంత్రిని ఒక్క జగన్ నే చూశానన్నారు. ప్రజాస్వామ్యంలో కుట్ర, కక్ష సాధింపు రాజకీయాలకు తావుండదని, విషయాన్ని జగన్ తెలుసుసుకోవాలని హితవు పలికారు.

ఏలూరులో తెలుగుదేశం బడేటి చంటి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కార్పొరేటర్ చేరిక

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 13

గౌరవంతో కూడిన రాజకీయం, అభివృద్ధితో కూడిన ఆంధ్రప్రదేశ్ స్థాపనే ధ్యేయంగా అభివృద్ధి ప్రదాతా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సువర్ణ పాలనను అందిస్తున్నారని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. అదేస్ఫూర్తితో ఏలూరు నియోజకవర్గంలో ఆదర్శవంతమైన పాలనకు తాను కూడా శ్రీకారం చుట్టానని ఆయన వెల్లడించారు. ఏలూరు నియోజకవర్గంలోని వైసిపికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఒకరి తర్వాత ఒకరు ఆ పార్టీని వీడి అధికార తెలుగుదేశం పార్టీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. ఇందులో భాగంగా ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సమక్షంలో ఏలూరు కార్పొరేషన్‌కు చెందిన ఐదుగురు కార్పొరేటర్లు వంకదారు ప్రవీణ్ కుమార్, దారపు అనూష, కలవకొల్లు సాంబ, అర్జి సత్యవతి, జనపరెడ్డి కనక శ్రీ రాజేశ్వరిలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే చంటి సాధరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రాజకీయాల్లో గౌరవం, విలువలు అనేవి ఎంతో కీలకమన్నారు. గౌరవంతో కూడిన రాజకీయం, అభివృద్ధితో కూడి ఆంధ్రప్రదేశ్ స్థాపనే ధ్యేయంగా కృషిచేస్తోన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో మిళితమైన తాను ఏలూరులో ఆదర్శవంతమైన పాలనను అందించేందుకే ప్రాధాన్యతనిస్తున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలందరితో చర్చించే వైసిపిని వీడి టిడిపిలోకి వచ్చేవారిని స్వాగతిస్తున్నామన్నారు. పార్టీ నేతలెవ్వరూ అధైర్యపడొద్దని, ఈ విషయంలో ఎక్కడా రాజీపడే పరిస్థితి లేదని, పార్టీని నమ్ముకుని ఉన్నవారికి తగిన గుర్తింపు ఉంటుందని తేల్చిచెప్పిన ఆయన,, ఐకమత్యంతో కలిసి అడుగులేసి అభివృద్ధిని ముందుకు తీసుకెళ్ళడంలో అందరూ భాగస్వాములవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. చరిత్రను తిరగరాసి, తాను కలలుగన్న ఏలూరును సాకారం చేసే దిశగా

శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నానని పేర్కొన్న ఎమ్మెల్యే చంటి,, ఒకరినొకరు గౌరవించు కుంటూ, అభివృద్ధి పాలనకు సహకరించాల్సిందేనని,, ఇందులో మరోమాటకు అవకాశం లేదని మరోసారి నొక్కి చెప్పారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంతో సాగుతోన్న కూటమి ప్రభుత్వ ప్రజారంజక పాలనలో భాగస్వాముల య్యేందుకు ముందుకు వచ్చిన వారికి టిడిపిలో స్థానం ఉంటుందన్నారు. అదే ఆలోచనతో ఇప్పటివరకు 27 మంది కార్పొరేటర్లు టి.డి. పి లో చేరారని, త్వరలో ఇద్దరు డిప్యూటి మేయర్లు, ముగ్గురు కో – ఆప్షన్ మెంబర్లు, ఒక విప్ ని భర్తీ చేసుకుంటాం అని వెల్లడించారు. వీరందరినీ కలుపుకుని త్వరలో నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయడంతో పాటూ నూతన పదవుల్ని కేటాయిస్తామన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటి మేయర్ చోడే వెంకటరత్నం, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు పెద్దిబోయిన శివప్రసాద్, ఎమ్మార్డీ బలరాం, బొద్దాని శ్రీనివాస్, రెడ్డి నాగరాజు, మంచెం మైబాబు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరి కి... ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఘన నివాళి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 13 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండిసి పరిధిలోనిఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకూరు మురళి మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి గారు కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర వేశారని విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచెలంచెలుగా జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారని 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ ఎంపీగా పనిచేశారు. 1985లో పన్నెండవ పార్టీ కాంగ్రెస్ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. పి.సుందరయ్య, ఇఎంఎస్, బిటిఆర్, హరికిషన్ సింగ్ సూర్జిత్, బసవ పున్నయ్య మరియు జ్యోతిబసు వంటి సీనియర్ నాయకులతో కలిసి పనిచేశారు. 1992లో జరిగిన 14వ పార్టీ కాంగ్రెస్ సెషన్‌తో పొలిట్‌బ్యూరోకు చేరుకున్నారు. మతతత్వం మరియు నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా సీతారాం ఏచూరి గారు క్రమం తప్పకుండా పార్లమెంటులో పోరాడారు. రవాణా, పర్యాటక, సాంస్కృతిక శాఖల స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ముఖ్యమైన నివేదికల తయారీకి ఆయన నాయకత్వం వహించారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం, 2004లో మొదటి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో ఏచూరి కీలకపాత్ర పోషించారు. సీతారాం ఏచూరి గారి విద్యాభ్యాసం హైదరాబాద్ లో సాగింది. ఆ తర్వాత ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ, జవహర్ లాల్ వర్సిటీలో ఎంఏ పూర్తి చేశారు. ఆర్థిక శాస్త్రంలో పరిశోధనలు ప్రారంభించిన ఆయన ఎమర్జెన్సీ సమయంలో జైలుకెళ్లడంతో వాటిని ఆపేశారు. సీతారాం ఏచూరి లేని లోటు ఓం పక్ష నాయకత్వం లోటు అని తెలియజేశారు.ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి గంగాధర్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కృష్ణ చైతన్య మాట్లాడుతూ

సీతారం ఏచూరి గారు సర్వేశ్వర సోమయాజులు, కల్పకం దంపతులకు 1952 ఆగస్టు 12న చెన్నై లో జన్మించారు. సీతారాం ఏచూరి గారు 1974లో ఎస్ఎఫ్ఐ చేరారు. 1975లో సిపిఎం ప్రాథమిక సభ్యత్వంను తీసుకున్నారు. 1985లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైయ్యారు. భారతీయ రాజకీయ, సామాజిక పరిస్థితులను ప్రజా ఉద్యమాలకు తాత్విక స్పష్టతతో తీర్చిదిద్దే రాజకీయ, సంస్థాగత బాధ్యతను నిర్వర్తించిన నాయకుడు ఏచూరి అని మంచి నాయకున్ని కోల్పోయామని వామపక్ష భావజాల పార్టీలకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారుసంతాప సభలో మంగపేట రీహ్యాబిటేషన్ యూనియన్ అధ్యక్షులు సగినాల సుబ్రహ్మణ్యం, వైస్సార్ యూనియన్ అధ్యక్షులు బాలకృష్ణ, సీనియర్ కార్మిక నాయకుడు విజయ కుమార్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బాబు, వినోద్, మణికంఠ, విజయ్ కృష్ణ, వాసు,సుబ్రహ్మణ్యం, అనిల్, రాజాచారి, సాయి, మనోజ్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు

బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్ట్ ను ఖండించిన ఎమ్మెల్సీ శ్రీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో సెంటర్ నుండి నినాదాలు చేసుకుంటూ మదర్ థేరిస్సా సెంటర్ లో బైఠాయించి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం అని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఖతం అవ్వటం ఎంతో దూరం లేదని ఎమ్మెల్సీ నిరసన తెలిపారు ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఘనంగా పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ.మోయిన్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.13,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ.మోయిన్ జన్మదినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్ శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాసుల సత్యనారయణ గౌడ్, నారగోని మహేష్ గౌడ్,మంగ ఆశోక్,మాజీ వార్డు సబ్యులు బేండే ప్రవీణ్,నెల్లుట్ల శ్రీశైలం,మంగ లింగేష్,పొట్ట అంజనేయులు,పంజాల లాలయ్య,నెల్లుట్ల సుధాకర్,కాసుల మహేష్ గౌడ్,ఓవల్డస్ వీరేశం,దెవరుప్పల రాధాకృష్ణ,రొడ్డ శ్రీనివాస్,పాముకుంట్ల రామాంజనేయులు,గొలనుకొండ శేఖర్,బరిశెట్టి మహేందర్,కాసుల రఘునందన్ గౌడ్,తుమ్మల నరసింహ రెడ్డి,తంగళ్లపల్లి రవి,ఎలుగల నరేందర్,బొర్ర వెంకట రెడ్డి,కాసులఅజయ్‌కుమార్,ఓవల్డస్ మహేష్,గొలనుకొండ బాస్కర్,ఎండీ మస్తాన్,పొట్ట పక్కిఖ,జంగయ్య,అస్లాం,బింగి చంద్రశేకర్ యాదవ్,శివ,రాకేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్.

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి,
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13

మహబూబాబాద్‌మున్సిపాలిటీకేంద్రంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ 29వ వార్డు కౌన్సిలర్ మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య సతీమణి సూర్ణపు సావిత్రి ఇటీవలే మృతి చెందగా విషయం తెల్సుకున్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి,మనోధైర్యాన్ని కల్పించారు...

వారితో పాటు అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య,కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి,ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరవెల్లి సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శు నాయక్,హెచ్ వెంకటేశ్వర్లు,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న,బండారు దయాకర్,సురేందర్,జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు,ప్రసాద్ నాయక్,వెంకట్ నాయక్,యాకూబ్ పాషా,గూడూరు మాజీ సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్,రాంశెట్టి వీరెందర్,విజయ,వంశి నాయక్,తుళ్ళ ప్రణయ్,హుస్సేన్,బాణోత్‌వెంకన్ననాయక్,భరత్,రాందాస్, శివ కృష్ణ తదితరులు ఉన్నారు...

బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్బంధాలు..అరెస్ట్‌లపై ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆగ్రహం.

ఖానాపూర్ నియోజకవర్గం
(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 13

ప్రజా పాలన ముసుగులో రేవంత్ రెడ్డి నియంత పాలన చేస్తున్నారు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అలాగే మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పై మరియు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల పై నాయకులపై పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు..

బీఆర్ఎస్ నేతలంటే ముఖ్యమంత్రి వెన్నులో ఎందుకంత వణుకు..! దాడి చేసిన కాంగ్రెస్ గూండాలను వదిలి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం సిగ్గుచేటని సీఎం కనుసన్నల్లో సాగుతున్న ఈ అక్రమ విధానాలను తెలంగాణ సమాజం గమనిస్తోందని. నిర్బందాలు అరెస్టులు ఆంక్షలు బిఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని అరెస్టులకు బెదిరేది లేదని అధికారం ఎవరికీ శాశ్వతం కాదని అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని అన్నారు..

లక్షెట్టి పేట్, దండేపల్లి, జన్నారం మండలాల్లో విద్యుత్ అంతరాయం

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 లక్షెట్టిపేట సర్కిల్ పరిధిలోని మూడు మండలాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఏ డి ఈ ప్రభాకర్ రావు తెలిపారు. లక్సెట్టిపేట్ పరిధిలోని 33 కెవి విద్యుత్ లైన్ల మరమ్మత్తు కారణంగా లక్షెట్టి పెట్, దండేపల్లి, జన్నారం మండలాల్లో శనివారం ఉదయం 10 గంటలనుండి 10:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు వినియోగదారులు గమనించి సహకరించాలని ఏ డి ఈ ప్రభాకర్ రావు కోరారు.

ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి:- జిల్లా వైద్యాధికారి సుజాత

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
విద్యార్థినిలు వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కరీంనగర్ జిల్లా వైద్యాధికారి సుజాత సూచించారు. చొప్పదండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమం గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషకాహార ప్రాముఖ్యత రక్తహీనత గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మొబైల్ వాడకం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి అవగాహన కల్పించి విద్యార్థులకు డాక్టర్లు వైద్య పరీక్షలు, ఐ చెకప్, హెచ్ బి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసి కౌన్సిలింగ్ ఇచ్చారు. మండల సమైక్య సమావేశంలో విఓఏ లకు అవగాహన కల్పించారు. సమైక్య భవనం ముందు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిడిపిఓ కస్తూరి ఏసిడిపిఓ నర్సింగరాణి ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి డాక్టర్ కీర్తన ఆర్బిఎస్ కేటీం ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, సఖి కోఆర్డినేటర్ లక్ష్మి, మహిళా సాధికారిత డిఎంసి కోఆర్డినేటర్ శ్రీలత, జెండర్ స్పెషలిస్ట్ శైలజ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రో మీర ఏపీఎం నర్మద పాల్గొన్నారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.13,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:-తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి స్మారకార్థం ఆయన విగ్రహాన్ని భువనగిరిలో ఏర్పాటు చేయాలని జిట్టా బాలకృష్ణారెడ్డి అభిమానులు,ఆత్మీయులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కుంభం తప్పకుండా జిట్టా విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.

ఎర్ర సూర్యుడు కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘనమైన నివాళులు... సిపిఎం మండల నాయకులు..

దామరచర్ల మండలం.సెప్టెంబర్ 13.
(జనసముద్రం న్యూస్):

మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారతదేశ ప్రజలకు ప్రజాస్వామ్య శక్తులకు ప్రపంచ రాజకీయ మేధావులకు తీరని లోటు కలగజేసిందని వారి సంతాప సభని సిపిఎం పార్టీ నాయకులు నిర్వహించారు,ఇట్టి సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమం నుండి పార్టీ ప్రధాన కార్యదర్శి వరకు అంచెలంచెలుగా ఎదిగిన ఆయన పోరాట జీవితాన్ని గుర్తు చేశారు,ఒక సందర్భంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఆహ్వానించినప్పటికీ అక్కడికి వెళ్లకుండా ప్రధానిని విద్యార్థుల నడుమ తీసుకువచ్చిన ధైర్యశాలి నాటి నుంచి నేటి వరకు ప్రతి పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు,భారత దేశ రాజకీయాలలో కీలక నేతగా ఎదిగి అంతర్జాతీయఆ స్థాయిలో మంచి గుర్తింపు పొందిన నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి ఒకరు అని యూపీఏ వన్ లో తనదైన శైలిలో పేద ప్రజల కోసం ఉపాధి హామీ చట్టం,సమాచార హక్కు చట్టం అదేవిధంగా అటవి హక్కుల చట్టం ఇటువంటి పేద ప్రజల కోసం అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించడంలో కీలకపాత్ర పోషించారన్నారు,కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాత విధాలను ప్రభుత్వ రంగ సమస్యల ప్రైవేటీకరణ రాజ్యాంగ పరిరక్షణ లౌకిక విలువలను కాపాడాలని కోరుతూ ప్రతిపక్ష పార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని అంతటి మార్టిస్ట్ మేధావిని కోల్పోవడం పార్టీకి వామపక్ష ఉద్యమానికి పూడ్చలేని తీరని,లోటు అని అన్నారు,

ఆయన మృతికి దామరచర్ల సిపిఎం మండల కమిటీ తరపున సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకుప్రగాఢ సానుభూతి ప్రకటిస్తుందన్నారు.

ఇట్టి కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్,దయానంద్,కాజా మొహిద్దిన్,బాల సైదులు,దుర్గయ్య,పిచ్చయ్య,హనుమంతు,కాంతారావు,సైదా,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం రేవంత్ రెడ్డి వేసిన కమిటీ ని రద్దు చేయాలి

- సెప్టెంబర్ 30 న ఛలో హైదరాబాద్ సచివాలయం ముట్టడి కి తరలి రండి
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక :నాయకులు

ఖానాపూర్ నియోజకవర్గం
(జనసముద్రం న్యూస్)సెప్టెంబర్ 13

ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మన్, దళిత బహుజన పార్టీ డి బి పి జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు ఇవ్వడం జరిగింది నేడు హైదరాబాద్ లోని పరివర్తన లా ఛాంబర్స్ పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రజా సంఘాలు మహిళ సంఘం ప్రతినిధుల సమావేశంతో పాటు విలేకరుల సమావేశం జరిగిన సమితి అత్యవసర కార్యవర్గం పలు తీర్మానాలు చేయడం జరిగింది

వర్గీకరణ చేయుటకు పూను కున్న కాంగ్రెస్ సర్కార్ పార్టీ ని తెలంగాణ లో బొంద పెడతామని హెచ్చరించారు ఎస్సీ. ఎస్టీ. క్రిమిలేయర్ పైన తీర్పు పైన ఇప్పటికే వంద రివ్యూ పిటిషన్ లు దాఖలు చేసినవి పెండింగ్ లో ఉండగా... ఇంత తొందరగా తెలంగాణ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ వర్గీకరణ కమిటీ వేయడం అత్యంత దారుణం అన్నారు.

ఈ కమిటీ ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు.

మనువాద మాఫియా పాలకులు వర్గీకరణ పేరుతో దళిత జాతులను ధ్వంసం చేయడానికి. రాజ్యాధికారం ను సాధించడానికి నిరోధించడానికి. దళితులను అణగదొక్కడానికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నం ను ఎదుర్కొంటామని అన్నారు. కాంగ్రెస్. బీజేపీ ప్రభుత్వం చర్యలు కు నిరశనగా..మోడీ. రేవంత్ రెడ్డి వర్గీకరణ మంత్రులు కమిటీ సభ్యుల దిష్టి బొమ్మ లను రేపు అనగా 14న శనివారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా తగుల బెట్టాలని కాంగ్రెస్ మంత్రులు, మ్మెల్యేల ఏమ్మెల్సీ. ఎంపీ ప్రజా ప్రతినిధులను ఈ నెల 19 నుంచి 29 వరకు అడ్డుకోవాలని నిరసన ఆందోళన చేయాలని దళిత సమాజానికి పిలుపునీచ్చారు

ఈ కార్యక్రమం లో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు. డాక్టర్. వి. ఎల్. రాజు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావు సమితి తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్. మాలమహానాడు (శ్రీ కృష్ణ వర్గం)అధ్యక్షులు పబ్బాతి శ్రీ కృష్ణ. రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. అశోక్.

వంచిత్ బహుజడి అఘాడి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శులు తీగల శేఖర్ సూర్య వంశీ విద్యాసాగర్ మాలమహానాడు మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు. సి.హెచ్.రోజా లీలా. తెలంగాణ బేగరి సంక్షేమ సంఘము అధ్యక్షులు పి. సుచంద్ర.

దర్జీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెండ్యాల సునీల్ చంద్ర రావు.

హై కోర్ట్ సీనియర్ న్యాయవాది కె. వెంకట రావు. మాలమహానాడు గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు భూపల్లి.హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ బజార్లో అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీరోల్ ఎస్సై

జనసముద్రం (డోర్నకల్ డివిజన్)

మహబూబా జిల్లా కురవి మండలంలోని మోదుగులగూడెం గ్రామంలో ఎర్రగడ్డ బజార్లో అన్నదాన కార్యక్రమం జరిగింది .ఈ అన్నదాన కార్యక్రమంలో మోదుగుల గూడెం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో సిరోల్ ఎస్సై సిహెచ్ నగేష్ ముఖ్య అతిథిగా వచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత కమిటీ సభ్యులందరి కలిసి ఎస్సై గారిని సన్మానించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఎస్సై గారు వచ్చినందుకు ఎర్రగడ్డ కమిటీ సభ్యులందరూ ధన్యవాదాలు తెలిపారు.

భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ రెండోవ వార్డులో డ్రైడే – ఫ్లైడే

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.13,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్

భూదాన్‌పోచంపల్లిమున్సిపాలిటీలోని రెండవ వార్డులో శుక్రవారం రోజున డ్రైడే – ఫ్లైడే కార్యక్రమంలో రెండవ వార్డ్ కౌన్సిలర్ కొంగరి కృష్ణ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.ఇళ్లల్లో ఉండే డబ్బులు, డ్రమ్ములు,రోళ్లు ఇతర సమాన్లో చాలా రోజుల నుంచి నిల్వ ఉన్న నీటిని తొలగించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు,ఆర్పీలు,ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
శ్రీ విఘ్నేశ్వర ఉత్సవాలలో భాగంగా శుక్రవారం 7వ రోజున గణేష్ ఉత్సవ కమిటీ బీర్ నగర్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో మహిళలు భక్తులు హాజరై పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్నల తిరుపతి నిట్టు శ్రీనివాస్ బండారు అనిల్ నిట్టు మునేష్ బండారి రాయుడు గుంటి సాగర్ వీర బ్రహ్మచారి బండారి సాయి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ఆర్థిక సాయం అందజేశారు

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ – 13

గత కొద్ది రోజుల క్రితం అవుతాపురం గ్రామంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు పాము శ్రీనివాస్ గారి తల్లి అయినటువంటి పాము ఉప్పమ్మ(70) గారు మరణించగా వారి దశదిన కర్మ సందర్భంగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ గారు అందించడం జరిగింది కావున వారు మాట్లాడుతూ ఆ ఇంటి పెద్దదిక్కు కోల్పోయిన మీరు ఎలాంటి ఆందోళన చెందుద్దని కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటా ఆని మనోధర్యాన్ని అందించడం జరిగింది ఇందులో భాగంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు బమ్మెరబోయిన రవి.మహిళా అధ్యక్షురాలు బొమ్మెర బోయిన రేణుక.ఉపాధ్యక్షరాలు గద్దల పద్మ.గదేరాజు వెంకటేష్.కమ్మగని ఐలయ్య.బెల్లంకొండ సాగర్.తండల సంపత్.మరియు ఓరుగంటి శివ తండాల మహేందర.పద్మశాలి సంఘం మండల ఉపాధ్యక్షుడు వేముల వెంకటాద్రి.పాము లక్ష్మణ్.సుధీర్.కోట సురేష్.సాలిడెంది యాకేష్.కొండ అనిల్.మధు గోపాల్.హరిష్. చిలుకమారి సత్యనారాయణపాము ప్రకాష్. సలిదండి శివరాముల. యకుబ్.చింత భాస్కర్.బాను సాయి.మరియు గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాశోజు సోమచారీ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర ఎన్నికల కమీషనర్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, హైదరాబాద్ ఓటర్ల జాబితా నోటిఫికేషన్ షెడ్యూల్

జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 13 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

ఓటర్ల జాబితా నోటిఫికేషన్ తేది.05.09.2024 లోని షెడ్యూల్ ప్రకారము, శుక్రవారం రోజున తేది.13.09.2024 న ముసాయిదా (డ్రాఫ్ట్) గ్రామ పంచాయతీ ఫోటో ఓటర్ల జాబితా (వార్డు, డివిజన్ సూచించుచూ) జిల్లాలోని (269) గ్రామ పంచాయతీలలో అన్ని మండల పరిషత్ కార్యాలయములలో ప్రచురించడం జరిగినది. తదుపరి, గ్రామీణ అసెంబ్లీ ఓటర్లను వార్డు , గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలో తిరిగి అమరిక చేయుటకు తేది.14.09.2024 నుండి తేది 21.09.2024 వరకు అభ్యంతరాల స్వీకరణ (రిసిప్ట్ ఆఫ్ ఆబ్జెక్షన్స్) కలదు. ఇట్టి ముసాయిదా గ్రామ పంచాయతీ ఫోటో ఓటర్ల జాబితా ప్రచురణ గురించి జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారిచే తేది.18.09.2024 రోజున మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారలచే తేది.19.09.2024 రోజున సమావేశము నిర్వహించవలెను మరియు ముసాయిదా గ్రామ పంచాయతీ ఫోటో ఓటర్ల జాబితా ప్రచురణ గురించి వారికి తెలియజేసి, అభ్యంతరాల స్వీకరణ/దాఖలు చేయుటకు తెలియజేయవలసియున్నది. అభ్యంతరాల పరిష్కారం (డిస్పోజల్ ఆఫ్ ఆబ్జెక్షన్స్) జిల్లా పంచాయతీ అధికారి, పెద్దపల్లిచే తేది.26.09.2024 వరకు పరిష్కరించబడును తుది (ఫైనల్) గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ (వార్డు, డివిజన్ సూచించుచూ) జిల్లా పంచాయతీ అధికారి, పెద్దపల్లి చే తేది.28.09.2024 రోజున జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో మరియు అన్ని మండల పరిషత్ కార్యాలయములలో ప్రచురించబడతాయి.

జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

డిండి మండలంలో సిపిఐ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు

జనసముద్రం సెప్టెంబర్ 13: డిండి:
సిపిఐ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా నల్లగొండ జిల్లా డిండి మండలంలో శుక్రవారం 76వ వార్షికోత్సవాలు డిండి మండలంలోని కందుకూరు గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన బొడ్డుపల్లి రామశర్మ స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అక్కడి నుండి మొదలై దాసరి నెమలిపూర్,ఖానాపూర్,టీ.గౌరారం,కామేపల్లి,ఎర్రారం,కే. గౌరారం,గోనబోయినపల్లి, బొగ్గులదోన,కాల్యా తండాడిండి,గోనకోల్,చెరుకుపల్లి,తవకలాపూర్,వీర బోయినపల్లి,రామంతాపూర్,సింగరాజు పల్లి,వావిల్ కోల్, ఎర్రగుంటపల్లి ,గ్రామాల్లో అమరుల స్తూపాలకు పూలమాలలు వేస్తూ,నివాళులర్పిస్తూ యాత్ర సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం ్కిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని,కమ్యూనిస్టుల చరిత్రను రూపుమాపాలని బిజెపి హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నంచేస్తుందనిఆయనఆరోపించారు.తెలంగాణ లో నైజాముకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం అగ్నికనంగా మారి దొడ్డి కమరయ్య ,చాకలిఐలమ్మ,అమరత్వంరావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి ,మహిముద్దీన్ పిలుపుతో ప్రజలంతా నిజాం కు వ్యతిరేకంగా పోరాడారని, అది కమ్యూనిస్టుల చరిత్ర అని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చి ,ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నియోజకవర్గంలో శుక్రవారం దిండి మండలంలో మొదలై,16నచింతపల్లిమండలంలోముగుస్తాయని,నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సిపిఐ అమరవీరుల స్మారక స్థూపాలకు నివాళులర్పిస్తూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలతో అమరులను స్మరించుకోవడం జరుగుతుందని అన్నారు.
ఈ వారోత్సవాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము బుచ్చిరెడ్డి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ,ఉపాధ్యక్షులు ఉప్పలయ్య,లక్ష్మీనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి , సుదర్శన్ రెడ్డి,ఉప్పునుంతల వెంకటయ్య,మండల సహాయ కార్యదర్శి శైలేష్,విజయేందర్ రెడ్డి,నాయకులు నూనె రామస్వామి,పళ్ళరంగారెడ్డి,ఆంజనేయులు,వెంకటేశ్వర్లు, రవీంద్ర శర్మ ,వెంగళయ్య, యనమల్ల నవీన్ ,శ్రీనయ్య, జూలూరు వెంకట్రాములు,చక్రి శ్రీనివాస్ రెడ్డి,రామ్‌రెడ్డిభారీములు,లచ్చయ్య,శాఖకార్యదర్శిలు, ప్రజానంఘాలనాయకులు,ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్ (ఆర్ఎస్ ఏఎస్ పీఎఫ్)

54 ఎర్ర చందన దుంగలను, ఒక మినీ లారీని పట్టుకున్న రిస్క్ టీం...!!

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 13
జన సముద్రం న్యూస్
సుమారు రూ.62.5 లక్షల విలువ కలిగిన ఎర్రచందనం దుంగలను మినీ లారీ తో సహా స్వాధీనం చేసుకున్న తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసులుఎర్రచందనంఅక్రమరవాణా అరికట్టడంలో భాగంగా ఆర్ఎస్ ఏఎస్ టిఎఫ్ ఎఫ్ఎసి తిరుపతి ఎస్పీ వారు రూపొందించిన ప్రత్యేక కార్యచరణ అమలులో భాగం గా ఆర్ఎస్ ఏఎస్ టిఎఫ్ ఎస్ పి పి. శ్రీనివాస్ వారి పరివేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. వారి ద్వారా రాబడిన సమాచారం మేరకు కడప రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎం చిరంజీవులు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ పి నరేష్ మరియు వారి సిబ్బందిని గురువారం అనగా 13.09.2024వ తేదిన ఉదయం నుండి నంద్యాల జిల్లా చాబోలు మార్గం దగ్గర కర్నూల్ నుండి కడప వైపు వచ్చు పోవు వాహనాలను తనిఖి చేస్తుండగా కర్నూల్ వైపు నుండి,ఒక మినీ లారీ వస్తూ వుండి పోలీసులు వాహనాలుతనిఖిచేయడముగమనించి,అందులోనివ్యక్తులువాహనమునుండిపారిపోవడానికిప్రయత్నించారు. అయితే ఆర్ఎస్ఐ మరియు వారి సిబ్బంది వెంబడించి నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. అనుమానంతోమినీలారిని పరిశీలించగా, అందులో ఒక ప్యాకెర్స్ మూవర్స్ చెందిన ఇంటి పరికరాలు బాక్సులు మరియు సుమారు 54 చెక్కబడిన ఎర్ర చందనదుంగలుతరలిస్తున్నట్లుగుర్తించడముఅయినది . దీనికి సంబంధించి తిరుపతి ఆర్ ఎస్ ఏ ఎస్ టి ఎఫ్ పి ఎస్ నందు కేసు నమోధు చేసి, సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఫీ కేసు దర్యాప్తు ప్రారంభించడం అయినది. సదరు కేసులో దర్యాప్తు లో భాగంగా పట్టుబడిన ముద్దాయిలను విచారించగా రాజస్థాన్ కు చెందిన వ్యక్తి, హైద్రాబాద్ కు చెందిన ఒకరు, ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరిని అరెస్ట్ చేయడమైనది. పట్టుబడిన వ్యక్తులు రాజస్థాన్, హైద్రాబాద్ ప్రకాశం జిల్లాకు, చెందిన వారుగా గుర్తించడం అయినది . ఈ కేసు వెనుక ఉన్న ఇతర స్మగ్లర్లను అరెస్ట్ చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నాము.
స్వాధీనము చేసుకొన్న వస్తువులు :-
1) టీజీ 10T 0487 అను నంబరు గల టాటా కంపెనీకి చెందిన మినీ లారీ.
(2) పట్టుబడిన ఎర్రచందనం దుంగలు 54, బరువు 1250 కేజీలు.
ఈ ఆపరేషన్ నందు పాల్గొన్న అధికారులు మరియు సిబ్బందికి రివార్డులు ప్రకటించడమైనది

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి జరిగిన నేపథ్యంలో మాజీమంత్రి హరీష్ రావు పిలుపు మేరకు హైదరాబాద్ బయల్దేరిన చొప్పదండి పట్టణ బీఆర్ఎస్ నాయకులను చొప్పదండి పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. తెల్లవారు జామునే మొదలైన అరెస్టుల విషయమై బీఆర్ఎస్ నాయకులు అరస్టులని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఒక ఎమ్మెల్యే పైనే దాడి చేస్తే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే అరెస్టులు నిరసన తెలిపితే అరెస్టులు పరిపాటిగా మారిపోయాయని కాంగ్రెస్ సర్కారు తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. అరెస్టు అయిన వారిలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు మావురం మహేష్, నరేష్ రావన్, స్తానిక నాయకులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

బీఆర్ఎస్ యువ నాయకులు పోలే అశోక్

వెల్దండ, సెప్టెంబర్, 14(జనసముద్రం న్యూస్)
వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామంలో ఎడ్ల సీతారామయ్య 2 రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకు న్న బీఆర్ఎస్ యువ నాయకులు పోలే అశోక్ కుటుంబ సభ్యుల ను పరామర్శించి 3 వేల రూపాయలు మృతుడి భార్య సాయమ్మ కు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్ర మంలో తిరుపతయ్య గౌడ్ డాకయ్య సహదేవ్ శివ మహేష్ శ్రీరాములు బాలయ్య అర్జున్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎంపిపి టంటం లక్ష్మయ్య

యాదాద్రిభువనగిరిజిల్లా సెప్టెంబర్.13, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ వినాయక మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొని,తదనంతరం మనోర్మ సింగ్ – విజయ్ సింగ్ ల ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంబించిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ & మాజీ ఎంపిపి టంటం లక్ష్మయ్య.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేశ్ గౌడ్,పట్టణ అధ్యక్షులు& మాజీ వార్డు సభ్యులు పంజాల పెంటయ్య గౌడ్,పంజాల సురేష్ గౌడ్,బెండ ప్రవీణ్,సామల వేణు,టంటం రాఘవేందర్,పంజాల శ్రీనివాస్,పొట్ట అంజి,మంగ లింగేష్,నెల్లుట్ల శ్రీశైలం,సోమ ముత్యాలు,గోరుకంటి నరేశ్,గోరుకంటి మహేష్ మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి.. జన్మదిన వేడుకలు జరుపుకున్న బిజెపి నాయకులు.. కార్యకర్తలు...!

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 13 జన సముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణంలోమాజీముఖ్యమంత్రి వరియలు, ప్రస్తుత బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినవేడుకలు.. అంగరంగ వైభవంగా జరుపుకున్నా స్థానిక బీజేపీ నాయకులు, సాయి ఆచారి, ప్రశాంత్ రెడ్డి, వాకచర్ల సుబ్బారావు మరియు నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం మైనది ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని బిజెపి అభిమానులు విశ్లేషకులు ప్రజలు కోరుకుంటున్నారు

గీతాంజలి హై స్కూల్ భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ బృందగీతాల పోటీలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13
మనకోట పట్టణంలో గీతాంజలి హై స్కూల్ లో భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ బృందగీతాల పోటీలు 2024 శుక్రవారం ఐఎంఏ హాల్ పత్తిపాక రోడ్ మహబూబాబాద్ లో జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సతీష్ గౌడ్ ప్రెసిడెంట్ బివిపి తెలంగాణ పాల్గొన్నారు
ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రూప్ సాంగ్ కాంపిటీషన్లో (తెలుగు మరియు జానపద విభాగము)గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ విద్యార్థిని విద్యార్థులు అద్భుతమైన పాటలతో అందరినీ ఆకట్టుకోని ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు.
ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ డైరెక్టర్ కె రామకృష్ణ గారు పిల్లలు అన్ని విషయాల్లో ముందుండి విజయం వైపు నడవాలని శుభాకాంక్షలు తెలిపి అభినందించారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం ఎం రావు వైస్ ప్రిన్సిపాల్ మంజుల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని పిల్లల్ని అభినందించారు

ఘనంగా హిందీ దినోత్సవ కార్యక్రమం

బోనకల్, మధిర నియోజకవర్గం,
ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 13:
మండల పరిధిలోని రావినూతల ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవంహిందీ ఉపాధ్యాయులు ఎండి గౌసుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించి, హిందీ యొక్క గొప్పతనాన్ని గురించి పిల్లలకు కథలు ఉపన్యాసాలు వివరించి, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి పుల్లయ్య, కోటేశ్వరరావు, ఎం శ్రీనివాసరావు, ఎండి గౌసుద్దీన్, వి ప్రమీల పాల్గొన్నారు.

మాజీ శాసనసభ్యులు స్వర్గీయ భూపతి రావుగారి ద్వితీయ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

జనసముద్రం సెప్టెంబర్ 13 బ్యూరో చీఫ్ :
పాలేరు మాజీ శాసనసభ్యులు స్వర్గీయ భీమపాక. భూపతి రావు గారి ద్వితీయ వర్ధంతి వేడుకలు శుక్రవారం భద్రాచలంలో జరిగాయి.
భూపతి రావు గారి కుమారుడు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ భీమపాక.నగేష్ సోదరులు తమ తండ్రి గారి ద్వితీయ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ పాల్గొని భూపతిరావు చిత్రపటానికి పూలమాల సమర్పించి శ్రద్ధాంజలి ఘటిం చారు.
ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ, స్థానిక న్యాయవాద ప్రముఖులు, పట్టణ ప్రముఖులు పాల్గొని భూపతి రావు గారికి ఘన నివాళులు సమర్పించారు.

గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జైనుర్ సంఘటన బాధితురాలిని పరామర్శించిన రాష్ట్ర గిరిజన కోపరేటీవ్ కార్పోరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి

ఖానాపూర్ నియోజకవర్గం
(జనసముద్రం న్యూస్)సెప్టెంబర్ 13
హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జైనూర్ ఘటన బాధితురాలు మెస్రం నీలబాయిని తెలంగాణ రాష్ట్ర జీసీసీ చైర్మెన్ కొట్నాక్ తిరుపతిశక్రవారంరోజునగాంధీఆసుపత్రికివెళ్లిపరామర్శించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడుతూ నీలబాయి గారి ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, బాధిత మహిళకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చేయాలని అన్నారు. కాగా సర్జరీ అవడంతో ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల బృందం ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని వైద్య బృందం తెలిపారు..
తదుపరి నీలబాయి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగాఉండాలనిభరోసానిస్తూ వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన వట్లూరు గురుకుల విద్యార్థినులు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 13
70 వ డిస్ట్రిక్ట్ లెవెల్ అండర్ 19 ఇయర్స్ ఆటల పోటీల్లో వట్లూరు గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనపరిచారు. హ్యాండ్ బాల్ , కబ్బడ్డీ, బాల్ బ్యాట్మెంట్,మరియు బాస్కెట్ బాల్ పోటీలలో ఏలూరు జిల్లా వట్లూరు గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొని వాళ్ళ ప్రతిభను కనపరచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.అర్హత సాధించిన విద్యారినులు ఎం. పావని, కె. పరిమళ, కె. హైమ శ్రీ, ఎన్. శరణ్య, సి. హెచ్. స్వాతి, జి. జాన్ జోషిత లను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

24,25వ వార్డు సచివాలయం లో యుహెచ్ఎస్ఎన్సి ఆధ్వర్యంలో మీటింగ్

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 13,
పల్నాడు జిల్లా, మాచర్ల.
పట్టణంలోని 24,25వార్డు సచివాలయం లో అంగన్వాడీ, శిశు సంక్షేమం మరియు ఆయా వార్డు ప్రజల ఆరోగ్యం గురించి 'యుహెచ్ఎస్ఎన్సి' సంస్థ ఆధ్వర్యంలో మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంచార్జ్ దొడ్డా.చందు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

యూనియన్ బ్యాంకు లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, సెప్టెంబర్ 13,

ఏలూరుజిల్లా,పోలవరం నియోజకవర్గం ,కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ నల్ల బెజ్జని పెట్టుకుని యున్న, బ్యాంకులో ఉన్న ఖాళీగా ఉన్న అన్ని రకముల పోస్టులను భర్తీ చేయాలని బ్యాంకులో ప్రతి బ్రాంచి కి ఏ క్యాడర్ లో ఎందరు స్టాఫ్ అవసరమో మెజారిటీ యూనియన్లతో కలిసి విశ్లేషించవలెను. తద్వారా లోటు ఉన్న క్యాడర్ లలో కొత్త ఉద్యోగులను నియమించవలెను. బ్యాంక్ సంతకం చేసిన ద్వైపాక్షిక ఒప్పందాలను తూచా తప్పకుండా పాటించవలెను. కొత్తగా విడుదల చేసిన apprenticeనోటిఫికేషన్‌నురద్దు చేయవలెను.

Performance linked incentive (PLI) లెక్కింపులో యూనియన్ ల అభిప్రాయాలను కూడా తీసుకొనవలెను. మెజారిటీ యూనియన్ల నాయకుల పై దాడులను వెంటనే ఆపాలి. బ్యాంకు పురోభవృద్ధికై మెజారిటీ యూనియన్లతో Business Development Council సమావేశం ఏర్పాటు చేయవలెను. Fulltime Housekeeper cum Peon నియమకాలకై RLCC Mumbai వద్ద చేసుకున్న త్రైపాక్షిక ఒప్పందాన్ని వెంటనే అమలుపరచాలి.

Accountability Policy లో ఉద్యోగులకు రక్షణ ఉండేలా మార్పులు చేయాలి.

పెండింగులో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలి. బ్యాంకులో పని చేస్తున్న eab ecb ubi టెంపరరీ ఉద్యోగులను రెగులర్ చేయాలి. బ్యాంకులో కాళీ ఉన్న సబ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేయాలి.

టెంపరరీఉద్యోగులందరికి ప్రభుత్వ అదేశాలకనుగునంగా వారి అకౌంట్లలోకి కనీస వేతనం చెల్లించాలి.

మేనేజ్మెంట్ బ్యాంక్ ఇమేజ్ పెంచే పేరుతో దుబారా ఖర్చును తగ్గించాలి.

మెరుగైన కస్టమర్ సర్వీస్ కి బ్రాంచీలలో కాష్ కౌంటింగ్ మెషీన్ లు, పాస్బుక్ ప్రింటర్ లు వంటి సదుపాయాలు సమృద్ధిగా అందించవలెను.

మేనేజ్మెంట్ ఉద్యోగుల పట్ల విష సంస్కృతిని ప్రోత్సహించడం మానాలి.

Thirdparty products మీద దృష్టిని తగ్గించి బ్యాంకింగ్ బిసినెస్ మీద ఎక్కువ దృష్టి పెట్టాలి. ఉద్యోగులకు కొత్త fringe benefit లు తీసుకురావాలి. యూనియన్ పరివార్ లో సెంట్రల్ గా సాంక్షన్ అయ్యే te bills వంటి వాటి విషయంలో నియమాలను అతిక్రమించకూడదు.

ఆఫీసర్స్ కి సంబంధించి క్రమశిక్షణ నియమాలను మెజారిటీ యూనియన్ తో చర్చించి మార్పులు చేయాలి.

విప్లవాభినందనములతో(AIUBOF) , (AIUBEA) , (AIBOC) , (AIBEA), ఉద్యోగస్తులు యూనియన్ బ్యాంకు ఎదుట నల్ల బ్యాచ్ ధరించుకుని ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నాపురం యూనియన్ బ్యాంక్ స్టాఫ్ పాల్గొన్నారు.

రాజంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షులుగా బచ్చోటి భాస్కర్, కార్యదర్శిగా మందా శివయ్య

రాజంపేట,జనసముద్రం న్యూస్

రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సంక్షేమమే లక్ష్యంగా రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ ముందుకు సాగాలని సీనియర్ పాత్రికేయులు కళాంజలి అప్పారావు, తాలూకా అధ్యక్షులు ఇండ్లూరి వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు జవ్వాజి మల్లికార్జున అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ సభా భవనంలో రాజంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం బాటలు వేయలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలను మంజూరు చేసేందుకు కృషి చేయాలన్నారు. అక్రిడేషన్ల మంజూరిలో షరతులు విధించరాదన్నారు. విద్య, వైద్యంతో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వెయ్యాలన్నారు. నూతనంగా బీజం వేసుకున్న రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని ఆకాంక్షించారు. రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా ముందుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

రాజంపేట ప్రెస్ క్లబ్ గౌరవ తాలూకా అధ్యక్షులుగా వెంకటరెడ్డి (సాక్షి)గౌరవ అధ్యక్షులుగా జవ్వాజి మల్లికార్జున(వార్త)ఎస్అప్పారావు(ఆంధ్రభారతి)ఈశ్వరయ్య (ఏబీఎన్)గౌరవ సలహాదారులుగా కొత్తపల్లి గణేష్,(సాయంకాలం)మలిశెట్టిసుబ్బనరసింహులు(అన్నమయ్య బుక్)నాగరాజు ఆచారి (ఆచార్య టీవీ)అధ్యక్షులుగా బచ్చోటి భాస్కర్ (విశాలాంధ్ర) ఉపాధ్యక్షులుగా ఓబులేసు (ఐన్యూస్) శివయ్య నాయుడు (ఆంధ్రప్రభ)చామంచి హరి (టీవీ5) రమణ (దిశ)ప్రధాన కార్యదర్శిగా మందా శివయ్య (ఆంధ్ర ప్రభ),కోశాధికారిగా బాలి పోగు సునీల్ (ప్రజాశక్తి)కార్య నిర్వాహక కార్యదర్శులుగా ఉదయగిరి కళ్యాణ్(ఆంధ్రజ్యోతి)ఎం. శ్రీహరి (సుమన్ టీవీ) నామ నరసింహ (నేటి సూర్య) బి. నాగేంద్రప్రసాద్(నేటి మన దేశం)ఈ. శివయ్య(మహా న్యూస్)సహాయ కార్య దర్శులుగా ప్రశాంత్ (ప్రైమ్ 9)చామంచివెంకటసుబ్బయ్య(అంతరాత్మ)చౌదవరం నరసింహ(టీవీ15)పసుపులేటి దుర్గయ్య (జీ తెలుగు) కార్యవర్గ సభ్యులుగా రాయలు (తరణం)పి. దివాకర్ (అక్షర టైమ్స్)టి.చంద్రశేఖర్ (అంకుశం)కె. మధుసూదన్ (ఆంధ్రప్రభ)చమర్తి వెంకటేశ్వర రాజు, సుధాకర్ (డ్రీమ్ టైమ్స్) శివ (ఎన్ఎస్ టీవీ)సంపతి. కృష్ణయ్య(ప్రజాకీర్తి)విజయ్‌కళ్యాణ్(ప్రజావిలేఖరి)లను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా రాజంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు

సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

- స్వచ్ఛతా కి భాగీదారి..ప్రజల భాగస్వామ్యం, అవగాహన, సహకారం ఎంతో అవసరం

- ఈనెల 17వ తేదీన మానవహారం, 20వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం

- ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాల నిర్వహణకు అధికారులు సిద్ధం కావాలి..జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 13

ప్రజల భాగస్వామ్యం, అవగాహన, సహకారంతో ఈనెల 17 నుండి అక్టోబరు 2 వరకు నిర్వహించే స్వభావ స్వచ్ఛత- సంస్కార స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రసెల్వి పిలుపునిచ్చారు.

శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో స్వచ్ఛ భారత్ దివాస్ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంపై జిల్లా అధికారులు, మండల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు జరిగే స్వచ్ఛతా హి సేవాకార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. శ్రమదానం ద్వారా పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం మన ప్రభుత్వ కార్యాలయం నుంచే మార్పు రావాలని స్పష్టం చేశారు. సెప్టెంబరు 17 నుంచి నిర్వహించే 2024 లో స్వభావ్ స్వచ్ఛత- సంస్కార్ స్వచ్ఛత అను నినాధంతో ఈ స్వచ్ఛతా హి కార్యక్రమం నిర్వహెంచబడుతుందన్నారు. జిల్లాలో కలెక్టరేట్ తో సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను, పోలీస్ స్టేషన్లలోను , పాఠశాలల్లోను, కళాశాలలు, హాస్టల్స్ లో అధికారులు, సిబ్బంది శ్రమదానం చేసి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ స్వచ్ఛతా హి కార్యక్రమంలో యువతను,కళాకారులను, ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేసి అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛతా హి సేవా 2024 లక్ష్యంలో భాగంగా స్వచ్ఛత, మెగా క్లీన్ నెస్ డ్రైవ్ లు, మురుగు తొలగింపు శుభ్రం చేసేందుకు కష్టతరమైన చెత్త ప్రదేశాల(బ్లాక్ స్పాట్స్) ను శుభ్రపరచడం కోసం పెద్దఎత్తున ప్రచారం చేయడంతోపాటు ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. శుభ్రం చేసిన ప్రాంతంలో తల్లికి వందనం పేరిట మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. అదే విధంగా ప్రజా ఆరోగ్య రక్షణలో సైనికులుగా(వారియర్స్) నిలుస్తున్న పారిశుధ్య కార్మికులకు ముందస్తు ఆరోగ్య పరీక్షలు, సామాజిక భద్రతా కవరేజికు ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 17వ తేదీన మానవహారం నిర్వహించడం, ఈనెల 20వ తేదీన పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు. అదే విధంగా ఈనెల 24వ తేదీన స్వచ్ఛతా ప్లెడ్జిని నిర్వహించడం జరుగుతుందన్నారు.

జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా మార్గదర్శకాలను, ఈనెల 17 నుండి అక్టోబరు 2వరకు నిర్వహించే కార్యక్రమాల షెడ్యూల్ ను వివరించారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణకు జిల్లాస్థాయి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డ్వామా పిడి ఎ. రాము, డిఎంహెచ్ఓ ఎస్. శర్మిష్ట, ఆర్ డబ్ల్యూఎస్ఇ సత్యనారాయణ, డిఇఓ ఎస్. అబ్రహం, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, ఎల్ డిఎం డి. నీలాద్రి, డిసిహెచ్ డా. పాల్ సతీష్ ఆరోగ్య శ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. రాజీవ్, డిప్యూటీ డిఎం హెచ్ వో డా. నాగేశ్వరరావు, ఎం హెచ్ వో డా. మాలతి, తదితరులు పాల్గొన్నారు.

-కష్టం విలువ తెలిసిన గొప్ప మనసు మన రైతుల సొంతం": దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

జనసముద్రం న్యూస్ ఏలూరుజల్లు టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 13

"దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు వరద సహాయక చర్యల నిమిత్తం రూ. 50వేల రూపాయల విరాళాన్ని అందించిన పెదపాడు మండలం సత్యవోలు రైతులు - అభినందించిన ఎమ్మెల్యే చింతమనేని"

పెదవేగి, సెప్టెంబర్13: ఒక వరి గింజ పండించటం కోసం ఎంతో కాలం కష్ట పడే రైతులకు కష్టం యొక్క విలువ తెలుసు కాబట్టే, రైతులు సైతం కూటమి ప్రభుత్వం తరఫున వరద సహాయక చర్యల్లో తమ వంతు భాగస్వామ్యం అవుతున్నారని, వరద సహాయక చర్యల నిమిత్తం స్వచ్ఛందంగా తరలి వచ్చి విరాళాలు అందిస్తున్న ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందిస్తునట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌నీపలువురుకూటమినాయకులు,అధికారులు,

ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించిపుష్పగుచ్చాలు అందించారు.

నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు.

పెదపాడు మండలం సత్యవోలు గ్రామానికి చెందిన రైతులు , ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నీ క్యాంపు కార్యాలయంలో కలిసి వరద సహాయక చర్యల నిమిత్తం రూ.50 వేల రూపాయల విరాళాన్ని అందచేసారు.

ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ"వరద సహాయక చర్యల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎంతో అండగా నిలిచిందని, దెందులూరు నియోజక వర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి వరద వల్ల నష్ట పోయినా ప్రజలకు తమ సేవలు అందించారని అన్నారు. వరద సహాయక చర్యల కోసం పెదపాడు మండలం లిసత్యవోలు గ్రామ రైతులు రూ.50 వేలు విరాళం అందించటం ఎంతో అభినందనీయం అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), లావేటి శ్రీనివాస్, బొప్పన సుధా, నంబూరి నాగరాజు, పార్టీ నాయకులు తాతా సత్యనారాయణ, ఉప్పలపాటి రాం ప్రసాద్, ఎంపిటిసి నాగరాజు, రావడి గాంధీ సహా పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నిబద్ధత గల మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి

ఘనంగా నివాళులు అర్పించిన సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,సెప్టెంబర్13,

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నిబద్ధత గల మార్క్సిస్టు మేధావి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఎస్ జె అచూత్తరావులు, కొనియాడారు. శుక్రవారంజగదాంబసీఐటీయూజిల్లాకార్యాలయానికి సిపిఐ, ఎఐటియుసి నాయకుల ప్రతినిధి బృందం వెళ్లి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సిపిఎం జిల్లాసీనియర్‌నాయకులువై.రాజు, జి.పోలేశ్వరరావు, ఎం.ప్రదీప్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావులను కలిసి పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు మాట్లాడుతూ ఏచూరి మరణం

దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టుఉద్యమాలకే కాదు.. దేశ రాజకీయాలకూ తీరని లోటున్నారు. విద్యార్థి దశనుంచే వామపక్ష భావాలను అలవరచుకున్న కామ్రేడ్ ఏచూరి తుదిశ్వాస విడిచే వరకు ప్రజా పోరాటాల్లో జీవించారని, చివరకు తన దేహాన్ని సైతం ప్రజాసేవకే అంకితం చేసిన కమ్యూనిస్టు అన్నారు. మరణించిన తర్వాత కూడా ఆయన పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల బోధన, పరిశోధనల కోసం దానం చేస్తున్నట్లు ఏచూరి కుటుంబీకులు ప్రకటించడం గొప్ప విషయమన్నారు. కామ్రేడ్ ఏచూరికి నివాళులు అర్పించారు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, సి ఎన్ క్షేత్రపాల్, ఏఐటీయూసీ నాయకులు ఎం మన్మధరావు, సిపిఎం నాయకులు కె.వి.పి.చంద్రమౌళి, ఎం.సూరీడు, కె.సత్యన్నారాయణ, జక్కాన సత్యన్నారాయణ, పోర్టు డిఎల్‌బి యూనియన్ నాయకులు లక్ష్మణరావు, ఈశ్వరరావు తదితరులుపాల్గొన్నారు

నెహ్రూ నగర్ అంగన్వాడి సెంటర్లో పోషకాహార మాసోత్సవాలు

లక్కిరెడ్డి పల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 13

ఐసిడిఎస్ ప్రాజెక్టులో భాగంగా పోషకాహార మాస ఉత్సవ కార్యక్రమం సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు ఈ కార్యక్రమాన్ని జరుపుతారు లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ అంగన్వాడి సెంటర్ నందు మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా ఊరు మొత్తం ర్యాలీగా తిరుగుతూ గ్రామ ప్రజలను ఉద్దేశించి సూపర్వైజర్ తులసమ్మ గారు మాట్లాడుతూ పోషక విలువలు కలిగినటువంటి ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడం వలన మన శరీరానికి ప్రోటీన్స్ విటమిన్స్ ఎక్కువ లభిస్తాయి అని తెలియజేశారు, కూరగాయలు, కందిపప్పు,, పాలు,గుడ్లు పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలని చెప్పారు పుట్టిన పిల్లలకు తల్లి ఖచ్చితంగా పాలు ఇవ్వాలని తెలియజేశారు 18 సంవత్సరాల లోపల ఉండే ఆడపిల్లలకు ఎవరైనా పెళ్లిళ్లు చేస్తుంటే మీ అంగన్వాడి కార్యకర్తకు తెలియజేయాలన్నారు

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ తులసమ్మ, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీదేవి, రుక్మిణమ్మ,నాగవేణి, పవన్ కుమారి, సుభాషిని,సుజాత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ప్లాంట్ ను రక్షించుకోవడమే సీతారాం ఏచూరి కి నిజమైన నివాళి

జనసముద్రం న్యూస్, ఉక్కునగరం, విశాఖపట్నం,సెప్టెంబర్13

విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించుకోవడమే సీతారాం ఏచూరి కి నిజమైన నివాళి అని స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు అన్నారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ప్లాంట్ స్టోర్ జంక్షన్ వద్ద నిన్న అకాల మరణం చెందిన సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభను నిర్వహించారు. ఈ సభకు స్టీల్ సిఐటియు అధ్యక్షులు వై టి దాస్ అధ్యక్షులు గా వ్యవహరించారు. ముందుగా ఆయనకు నివాళు లర్పించారు.

ఈ సభలో స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్, స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి,స్టీల్ ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, స్టీల్ ఏఐటీయూసీ అధ్యక్షులు కె ఎస్ ఎన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలపై అవగాహనతో కూడిన ప్రసంగాలను ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా ప్రసంగించడం ఆయన ప్రత్యేకతని వారు అన్నారు. బి హెచ్ పి వి ని బి హెచ్ ఇ ఎల్ లో విలీనం చేయడం, షిప్ యార్డ్ ను డిఫెన్స్ లో విలీనం

చేయడం వంటి కమిటీలకు చైర్మన్ గా వ్యవహరించారని వాటిని విలీనం చేయడంలో ఆయన ప్రధాన భూమిక పోషించారని వారు వివరించారు. సీతారాం ఏచూరి గారు బహుముఖ ప్రజ్ఞాశాలి అని భారత రాష్ట్రపతి, ప్రధాన మంత్రి తో సైతం నేడు కొనియాడుతున్నారని వారు అన్నారు. ఆయన విలువలతో కూడిన రాజకీయాన్ని ప్రతి ఒక్కరూ ప్రశంసించారు. ఆయన మృతి తీరనిలోటని ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాల కోసం కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారని, దీనిని రక్షించుకోవడమే ఆయనకు నిజమైన నివ్వాలని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు పి శ్రీనివాసరాజు, నీరుకొండ రామచంద్రరావు, జె రామకృష్ణ, స్టీల్ అధికార సంఘం ప్రధాన కార్యదర్శి కె వి డి ప్రసాద్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు భయ్యా మల్లయ్య, ఓబీసీ అధ్యక్షులు బి అప్పారావు, దొమ్మేటి అప్పారావు, కొమ్మినేని శ్రీనివాస్, డివి రమణారెడ్డి, దాలి నాయుడు గుమ్మడి నరేంద్ర, జెర్రిపోతుల ముత్యాలు, శ్రీనివాస్ నాయుడు, రామ్ కుమార్, మహాలక్ష్మి నాయుడు, పికె రెడ్డి, అట్టా అప్పారావు, పరంధామయ్య, శరత్, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ అధ్యక్షులు జి శ్రీనివాస్ తదితరులతో పాటు స్టీల్ సిఐటియు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా సి ఐ సన్మాన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 (పామిడి)

అనంతపురం జిల్లా, పామిడి మండలం లోని సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన రాజశేఖర్ రెడ్డి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు వైఎస్ఆర్సీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి. ఎద్దులపల్లి రామకృష్ణారెడ్డి. బొల్లు వెంకటరామిరెడ్డి. రామచంద్ర రెడ్డి. ఈశ్వర్ రెడ్డి. వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, మైనార్టీ నాయకులు, పాళ్యం రామాంజినేయులు, వివిధ గ్రామాల సర్పంచులు ,వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని సన్మాన కార్యక్రమం ఘనంగా చేయడం జరిగినది.

వరద భాదితులకు రెండు వాహనాల ద్వారా సహాయ నిధి తరిలిస్తున్న యమ్ యల్ ఏ గుమ్మనూరు జయరాం

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 (పామిడి)

అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, పామిడి పట్టణం లోని టిడిపి కార్యాలయం నుండి విజయవాడ వరద బాధితులకు సహాయ నిధి అందించాలని గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మునూర్ జయరాం, తన సొంత నిధి కింద 5 లక్షలు విరాలం అందించిన ఎమ్మెల్యే, పామిడి మండల నుండి దాదాపు రెండు లారీల నిత్యవసర సరుకులతో పాటు వస్త్రాలు, మరియు వంట సామాగ్రి వస్తువులు విజయవాడకు తరలించేందుకు జెండా ఊపిన ఎమ్మెల్యే ఈ సహాయ నిధికి సహకరించిన గ్రామ మరియు మండల ప్రజలకు స్థానిక టిడిపి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణ, ఎమ్మెల్యే తనయుడు ఈశ్వర్, స్థానిక నాయకుడు ఆర్ఆర్ రమేష్ మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతమ్మ, టిడిపి సీనియర్ నాయకుడు బొల్లు శ్రీనివాసులు, ముసిల్ రెడ్డి ,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులకు ప్రకృతి వ్యవసాయం పై ఒకరోజు కార్యశాల

చిన్నమండెం రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్,13 అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఈరోజు ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ శాఖ అధికారులకు అందరికీ శిక్షణ కార్యక్రమము అలాగే క్షేత్ర పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి .చంద్ర నాయక్ అలాగే డిపిఎం ఎస్.వి.ప్రవీణ్ కుమార్ జిల్లాలోని అందరూ ఏడీఏలు . మండల వ్యవసాయ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతులను వివరించి అలాగే శిక్షణా కార్యక్రమంలో అధికారులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని , ప్రకృతి వ్యవసాయంలో తయారుచేసే వివిధ రకాల ద్రావణాలు , ఘన, ద్రవ , బీజమృతలను తయారు చేసి అలాగే పీఎండీస్, ఎటిఎం, A గ్రేడ్ మోడల్స్ ను సందర్శించి తెలుసుకోవడం జరిగింది. అలాగే ప్రకృతి వ్యవసాయం చేసే రైతులతో వ్యవసాయ అధికారులు చర్చించి విధానాలను తెలుసుకున్నారు . ప్రకృతి వ్యవసాయం వలన మంచి ఆరోగ్యం, ఆహారం, మంచి లాభాలు రైతులు పొందవచ్చని తెలియచేశారు.

ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి –బీ.చంద్ర నాయక్, డిపిఏం – ఎస్.వి.ప్రవీణ్ కుమార్, జిల్లా లోని ఏడీఏ లు మండల వ్యవసాయ అధికారులు ,చిన్న మండెం మండల మండల పాయింట్ పర్సన్ సుబ్రమణ్యమాచారి .ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయులుకు సన్మాన కార్యక్రమం

గోకవరం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13

మండల కేంద్రమైన గోకవరం ఎస్వీఆర్ పంక్షన్ హాల్ నందు గోకవరం మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో యూటీఎఫ్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గోకవరం మెయిన్ స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బి.శ్రీనివాసరావు,మల్లవరం హైస్కూలులో ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్. వి.వి సత్యనారాయణ,వెదురుపాక ఎంపియుపి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎ.జ్యోగిరాజు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక కావడంతో వారిదంపతులకు, ఇటీవల5గురు రిటైర్డ్ ఉపాధ్యాయులుకి ఘనంగాసన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు,ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్ధి,భావితరాలకు బాటలు వేసే గురువులుగా సమాజంలో మంచి పౌరులుగా,దేశ నాయకులుగా తీర్చిదిద్ద గలవారు గురువులు ఉపాధ్యాయులేనని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దాసరి తమ్మన్నదొర,వరసాల ప్రసాద్,దాసరి చినబాబు,సుంకర రమణ,బత్తుల సత్తిబాబు,మడికి మైనరబాబు,పులపర్తి బుజ్జి,ఇనకోటి బాపన్న దొర,రిటైర్డ్ ఉపాధ్యాయులు,వెంకటేశ్వరరావు,వెంకటరమణ, యూటీఎఫ్నాయకులుహరినాద్,త్రిమూర్తులు,సాయిబాబు,శ్రీనివాస్, నాగభూషణం, కుమార్,పాల్,ప్రేమ కుమార్,తదితరులు పాల్గొన్నారు.రైటప్: ఉత్తమ ఉపాధ్యాయ దంపతులకు సన్మానం చేస్తున్న యూటీఎఫ్ నాయకులు,ఉపాధ్యాయులు.

నేడు మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ముఖ్య విజ్ఞప్తి

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 13, పల్నాడు జిల్లా, మాచర్ల, వెల్దుర్తి, దుర్గి. ఈరోజుఅనగా14.09.2024 రెండో శనివారం కావటంతో 132/33 కె.వి మాచర్ల మరియు 132/33 కె వి గుండ్లపాడు సబ్ స్టేషన్ పరిధిలో గల మాచర్ల టౌన్, మాచర్ల మండలం, దుర్గి మండలం మరియు వెల్దుర్తి మండల పరిధిలో గల అన్ని గ్రామాలలో ఈరోజు (శనివారం) ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. ఎందుకు అనగా 33 కె వి ఫీడర్స్ పరిధిలో లైన్స్ మెయింటినెస్ , బ్రీ బ్రాంచెస్ కటింగ్, సబ్ స్టేషన్ మెయింటినెన్స్ మరియు రోడ్డు వైడైనింగ్ వర్క్స్ జరుగుతుంది.

కావున ఆ ప్రాంతాలలో గల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించవలసిందిగా మాచర్ల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓఎస్డి ఎ.రామయ్య ఒక ప్రకటనలో కోరారు.

పౌష్టికాహారవిలువలు పై గర్భిణీలకు తల్లులకు అవగాహన

దొనకొండ ,సెప్టెంబర్13 జనసముద్రంన్యూస్,

స్థానిక మండలంలోని పెద్దన్నపాలెం పంచాయతీపరిధిలోనిచిన్న గుడిపాడు గ్రామంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవములు భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్. సుభాషిని ఆధ్వర్యంలో గర్భిణీలకు బాలింతలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు పిల్లలకు పౌష్టికాహారం అందించవలన మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం వలన తల్లి, పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, పప్పు ధాన్యాలు, పెసలు, అలసందలు, బొబ్బర్లు, సెనగలు మొదలగునివి వివిధ వంటకాలు తయారు చేసుకుని తినడం వలన ఆరోగ్యకరముగా ఉంటారని తెలియజేశారు. ఆకుకూరలు, కూర కాయలు, గుడ్లు, పాలు, ప్రతి దినం ఆహారములు తీసుకోవాలని కోరారు. మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ గ్రేస్ మాట్లాడుతూ అన్ని పోషక విలువలు ఉన్న ఆహారం పిల్లలకు ఇవ్వడం వలన పిల్లల పెరుగుదల బాగుంటుందని తెలిపారు. తదుపరి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త పద్మ ఆయా మహాలక్ష్మి గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతి పార్టీకి దేశానికి తీరని లోటు చిట్వేలి లో సంతాప సభలో సిఐటీయు నేతలు

చిట్వేలి జనసముద్రం సెప్టెంబర్ 13

సీతారాం ఏచూరి మరణం అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం సీతారాం ఏచూరి మరణం తీవ్రదిగ్భ్రాంతి కలిగించింది.

1986లో ఏచూరి గారితో పరిచయం ఏర్పడింది. నాడు ఆయన ఎస్.ఎఫ్ ఐ. జాతీయ అధ్యక్షుడుగా ఉండేవారు. నేను 1985 డిసెంబరులో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై డిల్లీకి వెళ్ళినప్పుడు మొదటిసారి కలిశాను. మార్క్సిజాన్ని లోతుగా అధ్యయనం చేసిన కమ్యూనిస్టు నేత. విప్లవోద్యమ నిర్మాణానికి, లౌకిక – ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు విశేషంగా కృషి చేసిన ధన్యజీవి. రాజ్యసభలో శ్రామిక ప్రజల వాణి వినిపించారు. ఆయన మృతి సిపిఐ(యం) పార్టీకే కాకుండా మొత్తం కమ్యూనిస్టు – వామపక్ష ఉద్యమానికి, లౌకిక – ప్రజాస్వామ్య ఉద్యమానికి తీరనిలోటు. సీతారాం ఏచూరి మృతికి ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు, సిపిఐ(యం) శ్రేణులకు సానుభూతిని తెలియజేశారు. స్థానిక ఎంఈఓ కార్యాలయం ఆవరణములో సీతారాం ఏచూరి గారి ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. కార్మిక రాజ్యం, సోషలిజం కోసం పోరాటమే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా పాల్గొన్న చిట్వేల్ సర్పంచ్ ఉమా మహేశ్వర్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా, సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్. సిఐటియు జిల్లా నేత ఏపీ ఏపిఎండిసి పోరాట కమిటీ జేఏసీ కన్వీనర్ ఆర్ వెంకటేష్ , వ్యవసాయ కార్మిక కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి, సిఐటియు మండల కార్యదర్శి వై సుజాత, సుధామణి, గురవయ్య వీఆర్ఏ డివిజన్ అధ్యక్షులు సుధాకర్, ఆటో యూనియన్ సిద్దు, మల్లి ఆటో వీఆర్ఏ సంఘ నాయకులు పాల్గొన్నారు.

గౌడ కళ్యాణ మండపం కోసం కొబ్బరికాయ కొట్టిన అఖిలభారత గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి)

ద్వారకాతిరుమల సెప్టెంబర్ 13: గోపాలపురం ఎన్డీఏ కూటమిఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆశీస్సులు మరియు ఆదేశాలతో ప్రఖ్యాతిగాంచిన పవిత్రమైన పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమలలో గీత కార్మికులు కోసం గౌడ కళ్యాణ మండపం కోసం స్థలం కేటాయించగా దానిలో ఉన్న జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించడానికి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు అఖిలభారత గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిచారు.మండల గౌడసంఘం అధ్యక్షుడు మిడతా రామకృష్ణ గౌడ్,రూపేష్ కుమార్ ల ఆధ్వర్యంలో గౌడసంఘం నాయకులు .ఎమ్మెల్యే వెంకటరాజుని కలిసి కల్యాణ మండపం కోసం స్థలం అడగగా వెంటనే స్పందించి బడుగు బలహీన వర్గాల వారిపై ఎంతో ప్రేమ మమకారము చూపిస్తూ స్థలం కేటాయించారు.ఈసందర్భంగా డాక్టర్ దాసరి శేషు మాట్లాడుతూ అడగగానే 50. సెంట్లు. స్థలం కేటాయించిన ఎమ్మెల్యే వెంకటరాజుకి గౌడ సంఘాల తరపున తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.ఎన్నో సంవత్సరాల కల ఇది నేడు నిజం అవుతున్న వేల ఎమ్మెల్యేకు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.ఇది వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని దానికి కుల పెద్దలు. ప్రభుత్వం సహకారాన్ని ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో బాలిన అంజిబాబు,కార్యదర్శి బోట్ల సాయి, టిడిపి శ్రేణులు.మండలటిడిపిబీసీ నాయకులు.మట్టపర్తి రూపేష్ కుమార్(బద్రి)బొండాడస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 17వ తేదీన నులిపురుగుల నిర్మూలన నివారణ దినోత్సవం

జనసముద్రంలో ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 13

:జిల్లాలో ఈనెల 17వ తేదీన నులిపురుగుల నిర్మూలన నివారణ దినోత్సవంగా నిర్వహించనున్నామని ఈ కార్యక్రమంలో అన్ని అంగన్ వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాల సిబ్బంది చురుకుగా పాల్గొనాని కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు.

శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో నులిపురుగుల నివారణ , ఆల్బెండ్జోల్ మాత్రలు అవశ్యకత కు సంబంధించి ప్రచార వీడియోలు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఏడాది నుంచి 19 ఏళ్ల లోపువారికి నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. పేగుల్లో నులిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదల మందగించడం, నీరసం, రక్తహీనత, చదువులో ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలతో బాధపడుతన్నారని వీటని నివారించేందుకు ప్రభుత్వం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. నులిపురగుల నివారణ దినోత్సవం రోజైన ఈనెల 17వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఏడాది నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ మాత్రలు పంపిణీ చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 17 వ తేదీన ఎవరైనా మాత్రలు వేసుకోకపోతే సెప్టెంబర్ 25వ తేదీన వారు మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎస్. శర్మిష్ట, జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయ అధికారి డా:పౌల్ సతీష్ కుమార్ ,ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. పద్మావతి, ఆర్ బిఎస్ కె జిల్లా ప్రోగ్రాం అధికారి డా కె. నరేంద్ర కృష్ణ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నరేష్ బొప్పన, తదితరులు పాల్గొన్నారు

మురుగునిటీ సమస్యతో ఇబ్బందిపడుతున్న గ్రామ ప్రజలకి ఉపశమనం సమస్యను పూర్తిగా పరిష్కరించిన పామిడి ఇంచార్జ్,

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 అనంతపురం జిల్లా (పామిడి రూరల్)

పామిడిమండలం,గుంతకల్లునియోజకవర్గం,శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండలం నాయకుడు ఆర్ ఆర్ రమేష్ నిన్నటి రోజున పామిడి మండలం నీలూరు గ్రామంలో పర్యటించి పలు సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామంలో మురుగునిటీ సమస్య ఎక్కువ గా ఉందని తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఈరోజు ఆర్ ఆర్ రమేష్ నీలూరు గ్రామానికిజెసిబి వాహనంపంపించి పనులు చేయించడం జరిగింది.నీలూరు గ్రామ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలోని మురుగునిటీ కాలువలో ఉన్న పూడికను మొత్తం తీయించి మురుగునిటీ సమస్యను పూర్తిగా పరిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో టీడీపీ కార్యకర్తలు, మరియు కూటమి కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

గణనాధునికి ఘనంగా తుది వీడ్కోలు

లక్కిరెడ్డిపల్లె ,జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,13

గణనాథ వర్షాలు కురిపించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా చూడయ్యా అంటూ లక్కిరెడ్డిపల్లె టౌన్ పరిధిలోని వినాయక ప్రతిమ వద్ద అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మద్దిరేవుల సురేంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కీర్తిశేషులు విశ్రాంత ఉపాధ్యాయులు మద్దిరేవుల వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. లక్కిరెడ్డిపల్లె ప్రధాన అర్చకులు హరి స్వామి ఆధ్వర్యంలో మద్దిరేవుల వారి కుటుంబ సభ్యులకు అర్చన తో పాటు పూజాది కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కమిటీ నిర్వాహకులు దుశాల వాళ్ళతో వారిని సత్కరించారు.

ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, వైస్ ఎంపీపీ సుబ్బరాయుడు, సర్పంచులు సిద్ధిక నాగిరెడ్డి, జనార్దన్ రెడ్డి, ఉప సర్పంచ్ లు రాజారెడ్డి , సంజీవరెడ్డి , మాజీ ఎంపీటీసీలో రామ్మోహన్ శెట్టి, శ్రీనివాసులు,రవి ఆచారి,అశోక్ రెడ్డి,నాగేంద్ర బాబు, సభాపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు

24 గంటల్లోనే మైనర్ బాలిక కిడ్నాప్ కేసును చేదించిన పోలీసులు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) కోడిగూడెం, సెప్టెంబర్ 13: ద్వారకా తిరుమల మండలంలోని కోడిగుడెం గ్రామానికి చెందిన 14 సంవత్సరాల వయస్సు గల మైనర్ బాలిక కు తెలంగాణ రాష్ట్రం నిజాంబాద్ జిల్లా బక్రాన్ పల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో ఇంస్టాగ్రామ్ నందు పరిచయం అవ్వగా సదరు మైనర్ బాలికను ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచయమైన వ్యక్తి ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి నమ్మించి 11వ తారీకు బుధవారం ఉదయం సదరు వ్యక్తి తల్లిదండ్రులు బాబాయి ఇద్దరు బావలతో కలిసి కారులో కోడిగుడెం గ్రామానికి బాలిక ఇంటి వద్దకు వచ్చి బాలిక కు మాయ మాటలు చెప్పి లొంగదీసుకుని పెళ్లి చేసుకోవడానికి తీసుకుపోయినట్లుఅందినసమాచారంతో ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ కేసు నమోదు అవ్వగా కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు,ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో భీమడోలు సిఐ జోసఫ్ విల్సన్ పర్యవేక్షణలో ద్వారకాతిరుమల ఎస్సై టి సుధీర్ సిబ్బందితో కలిసి కిడ్నాప్ గురైన బాలిక ఆచూకీ కనిగొని బాలికను కిడ్నాప్ చేసిన వారిలో ఏ1 ముద్దాయి గండికోట దశరథ్, అతని తండ్రి ఏ 2 గండికోట ఎల్లయ్య (వెంకట్), ఏ 3 తల్లి గండికోట లక్ష్మీ లను అరెస్టు చేసి మైనర్ బాలికను కిడ్నాప్ చేయుటకు ఉపయోగించిన టి జి 16 0695 నెంబర్ గల హెరిటేజ్ కారును సీజ్ చేశారు. ఈ కేసులో ఏ1 చెందిన బాబాయ్ అయిన ఏ4 గండికోట అశోక్, బావలు ఏ5 దండ్ల రాము,ఏ6 వల్లపు సురేష్ లను అరెస్టు చేయవలసి ఉన్నట్లుగా ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram